ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
30 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 110
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



# గర్వంగా ఫీలవుతున్నా..

మన్‌కీ బాత్‌లో మోడీ నోట తెలంగాణ

- తెలంగాణ ప్రజలపై ప్రశంసల జల్లు
- భావోద్వేగానికి గురవుతున్నా ఎన్నో నేర్చుకున్న ... ఎందరో స్ఫూర్తి మంతుల్ని పరిచయం చేశా
- ఎందరికో ప్రోత్సాహాన్ని అందించా
- వాన నీటిని మరింతగా ఒడిసి పట్టుకుందాం
- పండుగలకు స్థానిక ఉత్పత్తులను కొందాం ప్రధాని మోడీ
- 114వ ఎపిసోడ్ ప్రత్యేకమన్న ప్రధాని

**న్యూఢిల్లీ:** మన్‌కీ బాత్ 114వ కార్యక్రమంలో నీటి నిర్వహణతో పాటు పలు కీలకమైన అంశాల గురించి ప్రధాని మోడీ మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజల ప్రయత్నాలు, స్ఫూర్తిదాయకమైన కథనాలను మన్‌కీబాత్ చూపిస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభించి పదేండ్లు పూర్తిచేసుకోనున్న నేపథ్యంలో ఈ ఎపిసోడ్ తనకు -మిగతా 2 లో



# తహసీల్దార్లు బాధ్యతగా పని చేయాలి

- మీ సూచనలు, సలహాలతో రెవెన్యూ చట్టాల సవరణ
- ధరణితో ప్రజలకు ఇబ్బందులు
- అందుకే ఆర్ఓఆర్ చట్టాల రూపకల్పన
- రెవెన్యూ, గృహ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- 33 జిల్లాల్లోని తహసీల్దార్లతో ముఖాముఖి

**హైదరాబాద్** ప్రభుత్వ శాఖల్లో అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదనీ, అన్ని సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని -మిగతా 2 లో



# బీఆర్ఎస్‌ది మొసలి కన్నీరు

- మూసీ పరివాహక ప్రజలను రెచ్చగొడుతోంది
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం
- గోదావరి నీటిని మూసీనదిలో పారిస్తాం
- ఈస్ట్, వెస్ట్ రోడ్లు నిర్మిస్తాం

**హైదరాబాద్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును బీఆర్ఎస్ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మూసీ ప్రాంతంలో అవకాశవాద శక్తులు ప్రజలను రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో -మిగతా 2 లో

## 8 వేల కోట్లతో
# ఫోర్త్ సిటీకి మెట్రో



- రూ. 32,237 కోట్లతో రెండో దశ పనులు
- ఎయిర్‌పోర్టు అలైన్‌మెంట్‌లో పలు మార్పులు
- మొత్తం 6 కారిడార్లలో 116 కి.మీ వరకు సేవలు
- ఒకటిన్నర కిలో మీటర్ల భూగర్భ మార్గం
- డీపీఆర్‌లకు తుదిమెరుగులు దిద్దుతున్న హెచ్ఎంఆర్
- ఫోర్త్ సిటీ మినహా మిగిలిన డీపీఆర్‌లను త్వరలో ప్రభుత్వ అనుమతితో కేంద్రానికి..

**హైదరాబాద్** హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. రెండవ దశలో మెట్రో సేవలు ఫ్యూచర్ సిటీ వరకు విస్తరించనున్నారు. 6 కారిడార్లలో మొత్తం 116.2 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణాన్ని రూ. 32,237 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఇందులో కొత్తగా ఎయిర్‌పోర్టు నుంచి స్కిల్ వర్సిటీ వరకు రూ.8వేల కోట్లతో 40 కి.మీ. -మిగతా 2 లో



# పేదల ఇండ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

- ప్రజల ఆస్తులకు రక్షణగా ఉంటాం : బండి

**హైదరాబాద్** పేదల ఇండ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కారు పెద్దలు ఆక్రమించిన, కట్టిన భవనాలను కూల్చేస్తుందని తాము భావించామనీ, ఇప్పుడు మాత్రం పేదల ఇండ్లమీద పడిందని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో బీజేపీ సిటీ కార్యాలయంలో సేవా పక్వాడ ఫొటో ఎగ్జిబిషన్‌ను -మిగతా 2 లో



## మహిళా సంఘాలకు
# ఆర్టీసీ అద్దె బస్సులు

- వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుంటాం
- త్వరలో ఆర్టీసీలో ఉద్యోగ ఖాళీల భర్తీ
- దశలవారీగా 2400 ఎలక్ట్రిక్ బస్సులు
- మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్,** రాష్ట్రంలోని మహిళా సమాఖ్యలచే బస్సులను కొనుగోలు చేయించి అద్దె ప్రాతిపదికన ఆర్టీసీకి నడిపించనున్నామని, ఆ మేరకు మెప్మాతో -మిగతా 2 లో




# మహిళల ఆరోగ్యమే సమాజ శ్రేయస్సుకు పునాది

- పింక్ పవర్ రన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** మహిళల ఆరోగ్యమే కుటుంబ, సమాజ శ్రేయస్సుకు పునాది అని తమ ప్రభుత్వం బలంగా నమ్ముతోందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఎంఈఐఎల్, సుధారెడ్డి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు పింక్ పవర్ రన్ ఏర్పాటు చేశారు. 10, 5, 3 కిలోమీటర్ల కేటగిరిలో -మిగతా 2 లో



# లీగల్ నోటీసులకు భయపడేది లేదు

- చిన్న కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్లా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణలకు గాను సృజన్‌రెడ్డి పంపిన లీగల్ నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఘాటుగా స్పందించారు. "సీఎం బావమరిదికి చెందిన శోధ కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం. అవినీతి నిరోధక చట్టంలోని 7, 11, -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# గర్వంగా ఫీలవుతున్నా..

(మొదటి తరువాయి)

భావోద్వేగమైనదని అన్నారు. సామూహిక శక్తిని ప్రదర్శించే ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం మారిందన్నారు. మన్‌కీ బాత్ ద్వారా తన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియాకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా మసాలాలేని కంటెంట్‌ను ప్రజలు పట్టించుకోరనే అభిప్రాయం ఉండేదని.. ఈ కార్యక్రమం ఆ అభిప్రాయాన్ని మార్చేసిందన్నారు. స్ఫూర్తిమంతమైన కథలు, ప్రేరణ పొందే వ్యక్తులకు సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. నీటి నిర్వహణ గురించి ప్రస్తావించిన ఆయన.. నీటి సంరక్షణ ఎంత కీలకమో వర్షాకాలం సూచిస్తుందని చెప్పారు. నీటి సంరక్షణకు అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మెచ్చుకున్నారు. అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కలను నాటడం ద్వారా తెలంగాణ ప్రజలు కొత్త రికార్డు సష్టించారని అన్నారు. తెలంగాణతోపాటు ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా రికార్డు సాధించాయని పేర్కొన్నారు. 20 వేల భాషలకు భారత్ పుట్టినిల్లు అని పేర్కొన్న మోడీ.. దేశంలో వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. 'తల్లి పేరిట మొక్క' కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని చెప్పారు. క్రియేట్ ఇన్ ఇండియాలో భాగస్వామ్యం కావాలని నూతన ఉత్పత్తుల తయారీదారులకు మోడీ పిలుపునిచ్చారు. భారత్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న 'మేకిన్ ఇండియా'కార్యక్రమం ప్రారంభించి పదేండ్లు పూర్తయిందని ప్రధాని అన్నారు. దీంతో ప్రతి రంగంలోనూ ఎగుమతులు పెరిగాయని, విదేశీ సంస్థాగత మదుపరులను (ఎఫ్‌డీఐ) ఆకర్షించడంలో ప్రభుత్వం పురోగతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమం స్థానిక తయారీదారులకు సాయపడిందన్నారు. రానున్న పండుగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రజలకు పిలుపిచ్చారు. ఇదిలా ఉండగా.. 2014 అక్టోబర్ 3న తొలిసారి 'మన్‌కీ బాత్' కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే

# తహసీల్దార్లు బాధ్యతగా పని చేయాలి

(మొదటి తరువాయి)

రెవెన్యూ, గృహ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం రాష్ట్ర స్థాయిలో 33 జిల్లాల తహసీల్దార్లతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 972 మంది తహసీల్దార్లు ఉన్నారనీ, గ్రామీణ, మండల స్థాయిలో ఉండే సమస్యలను, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎదుర్కొంటున్న సమస్యలను తమ ద్వారా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రెవెన్యూ చట్టాల సవరణలో క్షేత్ర స్థాయిలో ఉండే సమస్యలకు తహసీల్దార్లు ఇచ్చే సలహాలు, సూచనలను కూడా అవసరమైన మేరకు పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. ఏ విధంగా, ఏం చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందో, ఎలా చేస్తే పరిష్కారం దొరుకుతుందో అన్ని విధాలా ఆలోచించి రెవెన్యూ చట్టాలను సవరిస్తామని చెప్పారు. రెవెన్యూ శాఖలో ఎంత నిజాయితీగా పని చేసినా నిందలు తప్పవనీ, అంతరాత్మను సాక్షిగా పెట్టుకుని పని చేయాలని సూచించారు. కార్యాలయాల్లో సిబ్బంది కొరత, మౌలిక వసతులు, ఫర్నీచర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోయినా అనేక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల వరకు చేరవేయడంలో, ప్రభుత్వ భూములను రక్షించడంలో తహసీల్దార్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారని తెలిపారు. ఇందుకనుగుణంగా వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తహసీల్దార్లు తప్పు చేస్తే వారికి చెడ్డపేరు వస్తుందో.. లేదో గానీ.. ప్రభుత్వానికి మాత్రం చెడ్డపేరు వస్తుందన్నారు. ప్రభుత్వం పక్షాన అన్ని వేళల్లో ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు జోడెద్దుల్లా పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తహశీల్దార్లకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి'లోని సమస్యలతో ప్రజలు, రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారనీ, అందుకే ఆర్ఓఆర్ చట్టాల రూపకల్పన చేసినట్టు తెలిపారు. పేదలు, రైతుల కష్టాలు మనందరికీ తెలుసనీ, ఎవరైనా, ఏమైనా సమస్యలతో మీ దగ్గరికి వస్తే వారిని విసుక్కోకుండా, కనీస మర్యాదతో సౌమ్యంగా మాట్లాడాలని సూచించారు. అంతకుముందు రాష్ట్రస్థాయిలో తహసీల్దార్లు తెలిపిన వారి శాఖాపరమైన, వ్యక్తిగత సమస్యలను, సలహాలను మంత్రి సానుకూలంగా ఆలకించారు. వాటికి ప్రతిస్పందిస్తూ రెవెన్యూ శాఖకు పెద్దన్నలా తాను ఉంటూ న్యాయమైన అందరి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# బీఆర్ఎస్‌ది మొసలి కన్నీరు

(మొదటి తరువాయి)

ఉన్న కాలంలో మూసీ సుందరీకరణ అన్నారనీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన అనగానే ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. మూసీ నిర్వాసితుల విషయంలో బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంతో పాటు, పునరావాసానికి పూర్తి భరోసానిస్తోందని తెలిపారు. అందుకోసం హైలెవల్ కమిటీ పని చేస్తున్నదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కోసం మూసీ రివర్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసుకుని ముందుకు పోతున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతోనే చెరువులు, మూసీ ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. తెలిసో, తెలియకో కొందరు మూసీలో ఇండ్లు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారని, పేదలను నిలబెట్టాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందే తప్ప, పడగొట్టాలని కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇప్పుడు ఆ నీటిని మూసీ నదిలో ప్రవహింపజేస్తామన్నారు. ఈస్ట్, వెస్ట్ వైపుల రోడ్లు, మూసీపై ప్లై ఓవర్లు నిర్మిస్తామని, పీపీపీ మోడల్‌లో నిర్మాణాలుంటాయని తెలిపారు. ప్రపంచంలోనే బెస్ట్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. 35 బృందాలతో సోషియో ఎకనమిక్ సర్వే చేస్తున్నామని తెలిపారు. వాక్ టు వర్క్ పద్ధతిలో ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా బాధితులకు ఉపాధి కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించి, అందులో చిన్నారులను ఆరేండ్లపాటు చదివిస్తామని తెలిపారు. స్వయం సహాయక మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తామన్నారు. రివర్ బెడ్ గుర్తించే నివాసాలకు కూడా భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లిస్తామన్నారు. మూసీ మాస్టర్ ప్లాన్ బ్లూ ప్రింట్ తయారు చేశామన్నారు, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న సంస్థలనే ఆహ్వానిస్తున్నామనీ, బీఆర్ఎస్ పార్టీ సమస్యను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. మల్లన్న సాగర్ భూనిర్వాసితుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో అందరికీ తెలుసన్నారు. మల్లారెడ్డి అనే రైతు చితిపెట్టుకుని చనిపోయారని గుర్తు చేశారు. 2013 భూనిర్వాసితుల చట్టాన్ని అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జీవో తీసుకువచ్చిందని విమర్శించారు.

# 8 వేల కోట్లతో ఫోర్త్ సిటీకి మెట్రో.

(మొదటి తరువాయి)

మేర నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ (డీపీఆర్)కు హైదరాబాద్ మెట్రో తుది మెరుగులు దిద్దుతోంది. ఇటీవలే మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండవ దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, ముఖ్యమైన ఫీచర్లు, స్టేషన్లు మొదలైన వాటిపై సవివరమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు. అన్ని కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్‌లకు తుది మెరుగులు దిద్దుతున్నామని, ట్రాఫిక్ అంచనాల విషయంలో హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిద్ధం చేస్తున్న కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్(సీఎంపీ) కోసం హెచ్ఏఎంఎల్ ఎదురుచూస్తోందని ఎండీ ముఖ్యమంత్రికి తెలిపారు. మెట్రో మార్గాల్లో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్-చెక్ చేయాల్సి ఉంటుంది. రెండవ దశ మెట్రో కారిడార్‌ల కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం డీపీఆర్‌లను సమర్పించడానికి ఇది తప్పనిసరి. గతంలో సీఎం నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పుడు ఆరాంఘర్, 44వ నెంబర్ జాతీయ రహదారి (బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేస్తున్నట్టు తెలిపారు. వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తర్వాత, ముఖ్యమంత్రి మెట్రో రెండో దశ కారిడార్‌లను ఆమోదించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్ 4.. నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ కవర్ చేస్తుంది. ఎల్బీ నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ ఆస్పత్రి, డీఆర్‌డీవో, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్, న్యూహైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా ఎన్‌హెచ్ మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఈ ఎయిర్‌పోర్ట్ లైన్ వరుసగా నాగోల్, ఎల్బీ నగర్, చాంద్రాయణగుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రో లైన్‌లకు అనుసంధానిస్తారు. అలాగే 1.6 కి.మీ భూగర్భంలో వెళ్తుంది. ఈ మార్గంలో భూగర్భ స్టేషన్ అయిన ఎయిర్‌పోర్ట్ స్టేషన్‌తో సహా మొత్తం 24 మెట్రో స్టేషన్లు ఉంటాయి. అలాగే, రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి కోకాపేట్ నియోపోలిస్ వరకు కారిడార్-5 మార్గం ఉంటుంది. బయోడైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్, నానక్‌రామ్ గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్ నియోపోలిస్ మీదుగా బ్లూ లైన్ పొడిగింపుగా నిర్మితమవుతుంది. ఇది మొత్తం ఎలివేటెడ్ కారిడార్. ఇందులో దాదాపు 8 స్టేషన్లు ఉంటాయి. ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్-6.. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ లైన్.. గ్రీన్‌లైన్ పొడిగింపుగా నిర్మించనున్నారు. ఓల్డ్ సిటీలోని మండి రోడ్ మీదుగా దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా ప్రయాణిస్తుంది. కారిడార్ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ఈ పేర్లనే వాటి చారిత్రక ప్రాముఖ్యత కారణంగా స్టేషన్ పేర్లుగా ఉంచనున్నారు. ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ మధ్య 60 అడుగుల రోడ్డు.. శాలిబండ జంక్షన్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 80 అడుగుల రోడ్డు ఏకరీతిగా 100 అడుగులకు విస్తరించనున్నారు. స్టేషన్ ఉండే ప్రాంతాల్లో మాత్రం 120 అడుగులకు రోడ్లు విస్తరిస్తారు. రోడ్డు విస్తరణ, మెట్రో అలైన్‌మెంట్‌లో దాదాపు 1100 ఆస్తులు ప్రభావితమవుతున్నాయి. ప్రభావితమైన 400 ఆస్తులకు ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశారు. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన, వారసత్వ, ఇతర సున్నితమైన నిర్మాణాలున్నాయి. వాటన్నింటికీ తగిన ఇంజినీరింగ్ పరిష్కారాలు, మెట్రో పిల్లర్ స్థానాల సర్దుబాటు ద్వారా వాటికి భంగం కాకుండా చూస్తున్నారు. 6 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ మెట్రో కారిడార్ ఇది. ముంబై హైవేపై రెడ్‌లైన్ పొడిగింపుగా కారిడార్-7ను నిర్మించనున్నారు.

# పేదల ఇండ్లను కూల్చడమే

## ఇందిరమ్మ రాజ్యమా?

(మొదటి తరువాయి)

ఎంపీ లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. కలెక్టరేట్లు, ఫైర్ స్టేషన్ల నిర్మాణం పేరుతో పేదల స్థలాలను బీఆర్ఎస్ సర్కార్ గుంజుకుందనీ, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లపై హైడ్రాతో కాంగ్రెస్ సర్కారు దాడులు చేయిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ తీరుతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిన్నదన్నారు. ఆర్థిక పరిస్థితి గాడితప్పిందని చెప్పారు. మాజీ సర్పంచుల బిల్లులను చెల్లించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. హైడ్రా దాడులపై ప్రభుత్వం పున:సమీక్షించకుంటే బీజేపీ కొట్లాడేందుకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ప్రజల ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకుంటామనీ, బుల్డోజర్లకు అడ్డుపడతామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ నోటీసులకు భయపడేది లేదు

(మొదటి తరువాయి)

13 సెక్షన్లను సీఎం ఉల్లంఘించారు. బావమరిదితో లీగల్ నోటీసు పంపితే భయపడతాననుకున్నారా? బావమరిదికి అమృతం పంచి, పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోం. రెండేండ్లలో రూ.2కోట్లు మాత్రమే లాభం ఆర్జించిన చిన్న కంపెనీ శోధ. ఆ కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్ ఎలా కట్టబెట్టారు? ఢిల్లీలో ఉన్న బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడటం కష్టమే. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్‌చవాన్‌లాగా నీకు శిక్ష తప్పదు" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా మరోసారి ఆరోపణలు చేశారు.

## మహిళల ఆరోగ్యమే సమాజ శ్రేయస్సుకు పునాది

(మొదటి తరువాయి)

మారథాన్లను నిర్వహించారు. వీటిలో పాల్గొని విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేయటంతో పాటు, వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో భాగంగా మారథాన్లకు హాజరైన వారు పక్షి ఆకారంలో నిలబడి గిన్నీస్ బుక్‌లో చోటుకు ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీక్షించటంతో పాటు భాగస్వాములైన వారిని ఉత్తేజ పరిచారు. అభినందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మనమంతా కలిసి తెలంగాణ మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సాధికారత గల భవిష్యత్తును నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ పరుగులో పాల్గొన్న వారు వేసే ప్రతీ అడుగు భవిష్యత్‌లో మహిళలు ఒంటరిగా సవాళ్లను అధిగమించేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్దామని సూచించారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతో పాటు వ్యవస్థలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పింక్ పవర్ రన్ కార్యక్రమం భవిష్యత్‌లో మహిళలు ఎలాంటి ఆరోగ్య సమస్యలనైనా అధిగమించేందుకు నాంది కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మేఘా కృష్ణారెడ్డి, సుధారెడ్డిలతో పాటు పాల్గొన్న ఔత్సహికులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా ఆరేండ్ల బాలిక**

పింక్ పవర్ రన్‌లో ఆరేండ్ల బాలిక ఎన్.పార్వతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లితండ్రులతో కలిసి పది కిలోమీటర్ల మారథాన్‌లో ఆ చిన్నారి పాల్గొంది. ఆ బాలికను సీఎం రేవంత్ రెడ్డి, ఎంఈఐఎల్, సుధారెడ్డి ఫౌండేషన్‌ల నిర్వాహకులు పీ.వీ.కృష్ణారెడ్డి, సుధారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మారథాన్ పురుషుల విభాగంలో విజేతగా లవ్ ప్రీత్ నిలిచారు. మొదటి రన్నరప్‌గా మోహన్, ద్వితీయ రన్నరప్‌గా ఆరిష్ యాదవ్ నిలిచారు. మహిళల విభాగంలో సీమా, సంజీవని మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. 10 కి.మీ మారథాన్ విజేతకు రూ.2,50,000 నగదు, మొదటి రన్నరప్‌కి రూ.1,75,000, ద్వితీయ రన్నరప్‌కి రూ.1,00,000 రూపాయల నగదు పురస్కారం సీఎం రేవంత్ రెడ్డి అందజేసారు. 5 కిలోమీటర్ల మారథాన్ పరుగు పందెంలో పురుషుల విభాగంలో విజేతగా శంకర్ లాల్ , మొదటి రన్నరప్‌గా అఖిల్ కుమార్, ద్వితీయ రన్నరప్‌గా అమన్ కుమార్ నిలిచారు. మహిళల విభాగంలో విజేతగా ప్రీతి, మొదటి, ద్వితీయ రన్నరప్‌లుగా సోనిక, రీను నిలిచారు. 5 కి.మీ మారథాన్ విజేతకు రూ.1,25,000, మొదటి రన్నరప్‌కి లక్ష, ద్వితీయ రన్నరప్‌కి డెబ్బై ఐదు వేల రూపాయల నగదు పురస్కారం సీఎం రేవంత్ రెడ్డి అందించారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాప్ చైర్మెన్ శివసేన రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఉషాలక్ష్మి ఫౌండేషన్ చైర్మెన్ ఉషాలక్ష్మి, ప్రభుత్వ అధికారి క్రిస్టీనా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

(మొదటి తరువాయి)

సంప్రదింపులు జరుపుతున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం కరీంనగర్, జనగామ జిల్లా లింగాలఘణపురంలో జరిగిన కార్యక్రమాల్లోనూ, సిద్దిపేటలో మీడియాతోనూ ఆయన మాట్లాడారు. కరీంనగర్-జేబీఎస్ మార్గంలో తిరిగే 35 ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను కరీంనగర్‌లో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, మేడిపల్లి సత్యం, సంజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరీంనగర్‌లో త్వరలోనే ఇదే తరహాలో మరో 39 బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందన్నారు. అలాగే, నిజామాబాద్‌కు 67, వరంగల్‌కు 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్‌కు 74 ఈ తరహా బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులు నడపాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తున్నదని తెలిపారు. అలాగే, మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందిస్తున్నదని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 2013 బకాయిలకు సంబంధించిన బాండ్ల డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, దసరాలోపు మిగతా ఉద్యోగుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు.

# కుల గణన వెంటనే చేపట్టాలి

**-స్థానిక సంస్థల కు ఎన్నికలు వెంటనే నిర్వహించాలి**
**-అంటువ్యాధులు,విష జ్వరాల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య ఆరోగ్య శాఖ విఫలం**
**-సీపీఎం గ్రామశాఖ మహాసభలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం విమర్శ**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగనన చేపట్టి రిజర్వేషన్లు అమలుచేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని ఖప్రాయిపల్లి గ్రామంలో పోన్నగాని భిక్షపతి, అధ్యక్షతన జరిగిన సీపీఎం గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన వెంటనే చేపట్టి స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసి ఏడు నెలలు కావస్తున్నా నేటికీ ఎన్నికలు నిర్వహించక పోవడం మూలంగా గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడపేరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా నీళ్లు నిలువ ఉండటం మూలంగా ప్రతి ఇంట్లో జ్వర పీడుతులు ఉన్నారని, వారికి సరైన వైద్యం అందించడంలో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. మురికి నీరు నిల్వ ఉండటం మూలంగా దోమలు వృద్ధి చెంది ప్రజలు చికెన్ గునియా, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి జబ్బులకు గురై అల్లాడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారిశుద్ధ్య నిధులు వెంటనే విడుదల చేసి దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. సంచార వైద్య బృందాల ద్వారా గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించాలన్నారు. వైద్యంతో పాటు విస్తృతంగా టెస్టులుచేసి మందులు అందించాలన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని కోరారు. నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఖప్రాయిపల్లి గ్రామ సీపీఎం కార్యదర్శిగా మహ్మద్ ముజ్జుక్ ని ఏకగ్రీవంగా ఎన్నికున్నరు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పొన్నగాని భిక్షపతి, దేవరపల్లి చంద్ర రెడ్డి, మద్దు ఇంద్రారెడ్డి,దేవరపల్లి వెంకట్ రెడ్డి, పంజల వీరమ్మ, పొన్నపు పద్మ, మరుపాక సుగుణమ్మ, నార్కట్ పల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో ట్రాక్టర్ ల బ్యాటరీలు చోరీ

**-మెయిన్ రోడ్డు లక్ష్యంగా వరుస దొంగతనాలు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన శనివారం రాత్రి ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం నుండి వెళ్ళు రాయిగిరీ-మోత్కుర్ మెయిన్ రోడ్డుపై తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద జరిగింది. బాధితుడు యెలగందుల మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేసి రాత్రి పడుకొని ఆదివారం ఉదయం పని నిమిత్తం ట్రాక్టర్ లు తీసే ప్రయత్నంలో ట్రాక్టర్ లు స్టార్ట్ కాకపోవడంతో బ్యాటరీ ని చూసే సరికి బ్యాటరీ అపహరణకు గురైనట్లు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. బాధితుడు తెలిపిన ప్రకారం బ్యాటరీల ఖరీద్ సుమారు 18000 రూ,,లు ఉంటుందని తెలిపారు.ఇదే రాత్రి ఏనుగు ఇంద్రారెడ్డి కాలనీలోని ఏనుగు ప్రభాకర్ రెడ్డి ట్రాక్టర్ బ్యాటరీ కూడా చోరీ జరిగింది అని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇక్కుర్తిలో ఇటీవల మృతి చెందిన ఎరోల్ల కిష్టయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం అందచేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో ఎరోల్ల కిష్టయ్య ఇటీవల మృతిచెందడం జరిగింది. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చొప్పరి మొగులయ్య , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడు మహేష్ , గ్రామ యువజన విభాగం అధ్యక్షులు ఆయిలి నరేష్ గౌడ్ , గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచ ఉపేందర్ యాదవ్ ,దొంతిరి శ్రీరాంరెడ్డి , సీనీయర్ నాయకులు ముద్దపాక వేణు ,ఓర్సు కుమార్ , మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసరి నాగరాజు , నాయకులు చామకూరి అంజిరెడ్డి , చామకూర రవీందర్ రెడ్డి , స్వామి ,కందుల కృష్ణ , నిలిగొండ మొగిలయ్య , ఆయిలి అనిల్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ కు ఎంపికైన విద్యార్థులు



**జనగామ జిల్లా తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**
జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జూనియర్ బాలబాలికల ఎంపిక క్రీడలు నిర్వహించారు కూనూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుచున్న సుతారి రిషిత డి అక్షయ,వేముల హేమంత్ (10వ తరగతి )ఎంపికయ్యారు కాగా పల్లె గౌతమి (9వ తరగతి)స్టాండ్ బై గా ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకంగా ఎంపిక చేసిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వీరన్న ఉపాధ్యక్షులు అయోధ్య జనగామ జిల్లా కోశాధికారి కాటం రాజిరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి క్రీడాకారులు 1వ తారీకు నుండి 3వ తారీకు వరకు జేఎన్ఎస్ స్టేడియంలో క్యాంపుకు హాజరు కావాలి తదనంతరం నాలుగో తారీకున హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు కాగా వీరిని పాఠశాల హెడ్మాస్టర్, మండల విద్యాధికారి ఎండి పర్వేజ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**



**జనగామ జిల్లా తరంగాలు ప్రతినిధి జఫర్గడ్**
మండలంలోని తిమ్మాపురం గ్రామ సిపిఎం పార్టీ గ్రామ మహాసభ ఎర్ర రవి అధ్యక్షతన మహాసభ జరుగగా ముఖ్య అతిథులుగా రాపర్తి సోమయ్య పాల్గొని మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయాలన్నారు. రైతులకు ఇస్తానన్న రైతు భరోసా కూడా వానకాలం సీజన్ అయిపోతున్న రైతులకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బ్యాంకుల్లో రెండు లక్షల పైబడి రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తానన్న మొత్తానికి పైబడి ఉన్న డబ్బును చెల్లిస్తానే మాఫీ చేస్తామనడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పక్కన పెట్టి మతాల పేరుతో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. గ్రామంలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో విధిలైట్లు, సైడ్ మోరీలు, సీసీ రోడ్స్, మీంద్రల్ వాటర్, ఘనపూర్ నుండి గ్రామానికి రావడానికి గతంలో వేసిన సీసీ రోడ్లు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు . అక్కడ అక్కడ రోడ్ వెంట ప్రమాదకరంగా బావులు. కాల్వర్ట్ లతో అవస్థలుపడుతున్నారు సమస్యలు చాలా పెరిగిపోయాయి కావున గ్రామంలోని సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

## ప్రధాని మోడీ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని దృశ్యాశ్రవణం ద్వారా తిలకించిన బిజెపి నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
ప్రధానమంత్రి ఆదివారం రోజు నిర్వహించిన మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని సేవా మహాయజ్ఞ జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి స్వస్థలం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో గల వారి నివాసంలో వీక్షిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ , జిల్లా బిజెపి పార్టీ కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,బొట్టు కృష్ణ, బొబ్బలి ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారి సత్యనారాయణ ,నాగం సత్తిరెడ్డి, మేడి సాగర్, ఏనుగు జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గణేష్ రెడ్డి, బూడిది నరసింహ, కోలా అనిల్, తిరుమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి




**తరంగాలు,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో శనివారం రోజు రాత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని వినాయకుడిని దర్శించుకుని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, పచ్చని పైర్లతో కళకళలాడుతూ ఉండాలిని, వర్షాలు సమృద్ధిగా కురవాలని వినాయకుడిని మొక్కుకున్నారు. వీరివెంటా వినాయక మండప కమిటీ సభ్యులు,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**జనగామ జిల్లా తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**
మండలంలోని, హిమ్మత్ నగర్ గ్రామం నందు బీ అర్ ఎస్ సీనియర్ నాయకులు తాటికాయల మొగిలి కుమారుడుక్రీ.శే.తాటికాయల సునీల్ మరణించినందున బితెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ తాటికొండ రాజయ్య హిమ్మత్ నగర్ లోని మొగిలి గారి ఇంటిని సందర్శించి మరణించిన సునీల్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవంలో పాల్గొన్న

**-నల్లమోతు భాస్కర్ రావు**




**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ధోనిటి కృష్ణ నాగమణి కూతురు కుమారుడు నవ్య చరణ్ లకు నూతన పట్టు వస్త్ర లంకరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా మాజీ సభ్యులు నల్లమోతు భాస్కరరావు, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, మరియు దోనేటి సైదులు పాల్గొన్నారు. భాస్కరరావు చిన్నారులను ఆశీర్వదిస్తూ, వారికి భవిష్యత్తులో అన్ని శ్రేయోభివృద్ధులు కలగాలని ఆకాంక్షించారు. అలాగే, వారు మంచి విద్య, సదాచారాలను పెంపొందించుకొని, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ కూడా చిన్నారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, కుటుంబానికి సన్మానించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, సన్నిహితులు, మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై, మహోత్సవాన్ని మరింత చక్కగా జరిపించారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన తాటికాయల రాజేందర్



**జనగామ జిల్లా తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** మండల కేంద్రం లోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన తాటికాయల సునీల్ మరణించగా తాటికాయల రాజేందర్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి తాటికాయల సునీల్ కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని రాజేందర్ భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారివెంట ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు తాటికాయల హరికృష్ణ, బల్లెపు నరేష్, కుల సంఘల పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

## ఇటీవల మృతిచెందిన ముత్యాల కుమార్ కుటుంబానికి 5000/-ల ఆర్థిక సహాయం అందచేత

### -సూదగానీ ఫౌండేషన్ చైర్మన్ సూదగానీ హరిశంకర్ గౌడ్ సహకారంతో



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలో ముత్యాల కుమార్ ఇటీవల మృతిచెందడం జరిగింది. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5000/-ల రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య గౌడ్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే అయిలయ్య , సినీయర్ నాయకులు కప్పే వెంకన్న , నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్ , గురుకు యాదగిరి , నాయకులు దుంప సతీష్ , టి సత్తయ్య , బీమగాని వెంకటేష్ , సాయి కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ కులపెద్దల ఏకగ్రీవ ఎన్నిక



**తరంగాలు/పర్వతగిరి:** ముస్లింలందరూ ఐక్యత గా ఉండి ఒకరికొకరు సహకరించుకోవాలని జిల్లా మాజీ కో అప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్,తురకల సోమారం మాజీ ఎంపీటీసీ షేక్ మహ్మద్ అలీ,మండల మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా లు అన్నారు. మన లో విభేదాలు ఏర్పడితే సమాజం లో చిన్న చూపు చూస్తారని వారన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలోని చింత నెక్కొండ గ్రామంలో నూతన మజీద్ కమిటీని కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా వారు ఎన్నుకున్నారు. ఎన్నికైన వారు మజీద్ బాగోగులు చూడడంతో పాటు,ఏ ఆపద వచ్చినా సహకరించాలనివారన్నారు. మజీద్ కమిటీ అధ్యక్షులుగా మహ్మద్ అమీర్ పాష, ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రంజాన్,కోశాధికారి మహమ్మద్ రియాజ్ లను కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, ఇస్మాయిల్,పాషా,బాబు తదితరులు హాజరైనారు.

## కేవ్లా నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన

### -బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి** రాయపర్తి మండలం ఊకల్ గ్రామ శివారులోని బాలాజీ నగర్ తండాలో మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ తండ్రి కేవ్లా నాయక్ ఇటివల మృతి చెందాడు. ఆదివారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు,వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై కేవ్లా నాయక్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విరి వెంట మాజీ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుల్ల వెంకన్న, పులి రాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో

# బిజెపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**-ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్**
**-ప్రోగ్రాం నిర్వాహకులు తుమ్మల మురళీధర్ రెడ్డి**
**-సోమాజిగూడ బాలాజీ మెడికల్ హాల్ వారు లక్ష రూపాయల మందులను వారి తండ్రి స్మారకార్థం పి లక్ష్మయ్య పేరుమీద అందచేత**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా మహా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాసప్తా కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పేదలకు ఇది పెద్ద గొప్ప వరం సామాన్యుడు నేడు పెద్ద ఆసుపత్రికి వెళ్ళలేరని పేదలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది పైచిలుకు ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఇట్టి మెగా వైద్య శిబిరానికి లక్ష రూపాయలు విలువగల మందులు బాలాజీ మెడికల్ స్టోర్ సోమాజిగూడ వారు వారి తండ్రి స్మారకార్థం పి లక్ష్మయ్య పేరు మీద అందించారు. సేవా మహా యజ్ఞ జిల్లా కన్వీనర్ ప్రోగ్రాం నిర్వాహకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, లైన్స్ క్లబ్ వారు రూపా రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బిజెపి జిల్లా కోశాధికారి నాయకులు గుజ్జ సోమనర్సయ్య గుప్తా, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, బొట్టు కృష్ణ ,బొబ్బలి ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ, నాగం సత్తిరెడ్డి, లోడి వెంకటయ్య, మేడి సాగర్, పరకాల రాంబాబు, బబ్బూరి శివలింగం గౌడ్, లోడి మహేష్ ,బూడిద నరసింహ, ఆకుల రవీందర్ ,కోల అనిల్, ఏనుగు జితేందర్ రెడ్డి, లోడి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి






**-మహిళా సాధికారతి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు నడుస్తుంది**
**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ఓరుగల్లు అంటేనే రాణి రుద్రమదేవి పౌరుషం,పోటీ తత్వం గుర్తుకు వస్తుందని, ఓరుగల్లు బిడ్డలుగా మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని,రాణి రుద్రమదేవి పోరాట పటిమను ఉనికి పుచ్చుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజిపేట పరిధిలోని 61వ డివిజన్ సిద్దార్థ నగర్ లో రూ. 22.60లక్షలతో నిర్మించిన రాణి రుద్రమదేవి మహిళా భవనాన్ని(కమ్యూనిటీ హల్ ) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ కీలక శాఖలలో మంత్రులు, మేయర్, జిల్లా కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్ మహిళలేనని గుర్తు చేశారు. రాణి రుద్రమాదేవి కమ్యూనిటీ హల్ అన్ని కార్యక్రమాలకు వేదిక కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబూబకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,శ్రవణ్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రమేష్,సాగరిక రమాకాంత్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సతీష్, హేమంత్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, మహిళ మండలి విజయ లక్ష్మీ, మహిళా పుష్ప , భాను, గొట్టేముక్కులస్వరూప, నీరజ, అరుణ రెడ్డి,భానుమతి, పందు రంగరావు, చంద్రావు, సత్యనారాయణ రావు మరియు అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం...






**-వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** సీపీఆర్ ప్రక్రియ పై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాలలో శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా సీపీఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీనివాస్ ప్రజలకు సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. హార్ట్ ఎటాక్ కు గురైన వ్యక్తి ఆపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు సీపీఆర్ చేయడం ద్వారా ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుత రోజులలో వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. కావున ప్రతీ ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మానవ శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటని తెలిపారు. గుండె పనితీరుపై ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కావున గుండె ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీఎం అండ్ హెచ్ వో సాంబశివ రావు, కార్డియాలజీ వైద్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నిర్మాణ నూతన కమిటీ...





**తరంగాలు /ప్రతినిధి,కే సముద్రం:** కేసముద్రం విలేజ్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నూతన గ్రామ కమిటీ మరియు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి గుడి నిర్మాణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గత వారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ గ్రామ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఆరెందుల కుమారస్వామి ఎన్నిక కాగా ఉపాధ్యక్షులు బొల్లోజు నరసింహ చారి, కందాల ఆదర్శ్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి జితేందర్ రావు, కోశాధికారిగా బొల్లోజు రమేష్, గౌరవ అధ్యక్షులుగా ఉల్లి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా బొల్లోజు వెంకటేశ్వర్లు, నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఆదివారం గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఆలయ కమిటీకి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కేసముద్ర విలేజ్ విశ్వబ్రాహ్మణ సంఘం యొక్క బ్రహ్మంగారి ఆలయ నిర్మాణం కొరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షులు చిట్టోజు రమణాచారి ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా ఉల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కర్ణ కంటి నాగన్న, కోశాధికారిగా ఆరెందుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా బొల్లోజు శ్రీనివాస చారి, కార్యవర్గ సభ్యులు చిట్టోజు చక్రధర్, చిలుముల సదానంద చారి, ఉల్లి వెంకటేశ్వర్లు, బొల్లోజు యాకాంబ్రా చారి, చిట్టోజు యాకయ్య చారి నూతన గుడి నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కమిటీ అయినా అలాగే ఆలయ నూతన కమిటీలకు ప్రతి సభ్యులు సహాయ సహకారాలు అందించాలని గుడి నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోవాలని అన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సంఘం కమిటీ మరియు ఆలయ నిర్మాణ కమిటీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణాన్ని ఒక లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోవాలని ఆలయ నిర్మాణం కొరకు ప్రతి సభ్యులు ముందుకు రావాలని నిర్మాణ కమిటీకి సహాయ సహకారాలు అందించాలని గ్రామ కమిటీకి మరియు సంఘ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మరియు పెద్దలు పాల్గొనడం జరిగింది.


## ఎడ్ల వెంకన్న భౌతిక దేహానికి డోర్నకల్ ఎమ్మెల్యే నివాళి...

**-వెంకన్న పార్థివ దేహాన్ని చూసి కంటతడి పెట్టుకున్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**



**తరంగాలు/కురవి :** కురవి మండలం నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ వెంకన్న భౌతిక దేహాన్ని సందర్శించారు.వెంకన్న భౌతిక దేహాన్ని చూసి ఎమ్మెల్యే కంటతడి పెట్టుకున్నారు. అనంతరం భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా వారికి అండగా ఉంటా అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే తో పాటు కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,కురవి మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని అవమానించిన అధికారులను సస్పెండ్ చేయాలి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** ఎస్సి, ఎస్టీల హక్కుల పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన కమిషన్ చైర్మన్ హై కోర్ట్ జార్జ్ ర్యాంక్ కలిగిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి మెదక్ జిల్లాలో ప్రోటోకాల్ పాటించకుండా అవమానించడాన్ని మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్. అత్యున్నతమైన ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ నే అవమాన పరుచడం అంటే రాష్ట్రంలో ఎస్సి ఎస్టీల హక్కులను అధికారుల రూపంలో ఈ స్థాయిలో ఈరకంగా కాలరాస్తుండడం చూస్తుంటే కింది స్థాయిలో బౌషత్ లో ఎస్సి ఎస్టీల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని చైర్మన్ ని అవమాన పరిచిన అధికారులను వేంటనే సస్పెండ్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల వీరపెద్దులు, జిట్ట సోమయ్య, గడ్డం నర్సయ్య, కూరెళ్ల రమేష్, కూరెళ్ల నర్సింహా, పల్లె నవీన్, కూరెళ్ల చెంద్ర శేఖర్, గుగ్గిళ్ల క్రిష్ణ, చెడిపెల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి సన్మానం



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులు అయిన గంట సంజీవరెడ్డిని కల్వల గ్రామానికి చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నెల్లికుదురు మండలం నర్సింహులగూడెం లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లా యాదవ్ ఒడ్డి,కమిటీ సభ్యులు గంటా బాలకృష్ణారెడ్డి,సామల వెంకన్న,సంద పవన్,సామల రమేష్,మండ శేఖర్ రెడ్డి,గంట రామ్మోహన్ రెడ్డి,మామిడాల శ్రీనివాస్,పోతబోయిన ఉప్పలయ్య,మర్యాద వెంకన్న,దయ్యాల యాకన్న తదితరులు ఉన్నారు.

## సంకేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-జుమ్మిడి గోపాల్ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లో సమస్యలు పరిష్కరించాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, కాస్మొటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచాలి. అదేవిధంగా సకాలంలో బిల్లులు రాకపోవడంతో విద్యార్థులకు భోజనం సరిగ్గా పెట్టడం లేదన్నారు. బిల్లులు రాకపోవడం వలన వార్డెన్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వచ్చేది చలికాలం కాబట్టి విద్యార్థులకు బేడ్షీట్స్, దుప్పట్లు, సకాలంలో ఇవ్వాలని అన్నారు. ఇట్టి హాస్టళ్లలో బడుగు బలహీన, పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కల్వలఆదర్శ పాఠశాలలో యోగా తరగతులు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలో కల్వల గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోయోగాతరగతులు తెలుగు ఉపాధ్యాయులు జే.సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యము, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసము పెంపొందించుకోవాలని ఇట్టి తరగతులు నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగాపిజిటి తెలుగు సోమయ్య ను ప్రిన్సిపాల్ పి.నవీన్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## జర్నలిస్టులకు అండగా యాదాద్రి భువనగిరి ప్రెస్ (క్లబ్ )సొసైటీ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రెస్ (క్లబ్) సొసైటీ ఆపదలో ఉన్న జర్నలిస్టులకు అండగా ఉంటుందని సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు, కోశాధికారి ఆరే కుమార్ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన విలేకరులు దండు కృష్ణ, సుర్వంగ కుమార్ లకు సొసైటీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రింట్ ఆండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆపదలో సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రెస్ క్లబ్ అహర్నిశలు పనిచేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ప్రెస్ (క్లబ్) సొసైటీ కార్యవర్గ సభ్యులు కూరేళ్ల మల్లేశం,సొసైటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, భువనగిరి కిషన్, గోపి మహేష్ , మొహమ్మద్ శానుర్ బాబా ,నిమ్మల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు

**-శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనమైన సన్మానం. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కుర్ర కృష్ణకాంత్ కి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు, ఒక ఉపాధ్యాయుడు చిత్తశుద్ధి క్రమశిక్షణ అంకితభావంతో విధులు నిర్వహిస్తే ఎంతోమంది విద్యార్థిని. విద్యార్థులకు ఉన్నత పౌరులుగా. డాక్టర్లుగా ఇంజనీర్లుగా. ఉన్నత అధికారులుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుంది. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్నత స్థానం ఇవ్వాల్సిన అవసరం అందరికీ ఉంది. ఉపాధ్యాయుడు లేనిదే విద్య లేదు. అభివృద్ధి లేదు. అన్ని వృత్తుల వారిగా తయారు చేసేవాడే ఉపాధ్యాయుడు అని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శ్రీకృష్ణ కాంత్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నూతనంగా మండల విద్యాధికారులుగా బాధ్యతలు తీసుకున్న మండల విద్యాధికారులకు జిల్లా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.సభాధ్యక్షులు బనావత్ సైదులు నాయక్, మూడ్ తిరుపతి నాయక్, బాలాజీ నాయక్, బాలునాయక్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, లావూరి వెంకన్న, వరలక్ష్మి, ధర్మానాయక్, వెంకట్రామ్ నాయక్, శ్రీను నాయక్, తవుర్య, సీతారాం నాయక్, స్కైలాబ్ నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయండి

**-తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ,ఆలయ కమిటీ చైర్మన్ చైతన్య కుమార్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
మహబూబాద్ జిల్లాలోనే ఉన్న ఏకైక దుర్గామాత గుడిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ అండ్ జీఎం మరియు ఆలయ కమిటీ చైర్మన్ ఎం.చైతన్యకుమార్ కోరారు.కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారు తౌర్యాతండ జీపీ పరిధిలోని దుర్గామాత గుడిలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలోనే ఏకైక దుర్గామాత గుడిని ఇక్కడ నిర్మించినట్లు,ఆలయంలో నిత్య పూజలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ గుడి దేవాదాయ శాఖలో నమోదై ఉందని వెల్లడించారు.అంతేకాకుండా భక్తులకు పారదర్శకంగా నగదు రహిత బ్యాంకు క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడంతో పాటు గుడి నలుమూలల కనిపించే విధంగా విద్యుత్ రహిత సోలార్ తో వెలిగే ఆరు ఫర్డ్ లైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.

# డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు ఘన సన్మానం



**తరంగాలు/ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి :**
ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ అధ్యక్షతన జైపూర్ మండలం వేలాల గ్రామంలో యాదవ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షులు శేషిదర్ యాదవ్, ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ ఆధ్వర్యంలో రెండవసారి డాక్టరేట్ పొందిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ను యాదవ సంఘం నాయకుల తో కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కి రెండవసారి సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ రావడం భారత సేవా రత్న అవార్డు రావడం అభినందనీయమన్నారు.డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ గొల్ల కురుమల కోసం అహర్నిశలు పరితపిస్తూ అనేక సామాజిక సేవలు చేస్తూ ఉన్నత స్థానం అవార్డ్స్ పొందడం హర్షించదగ్గ విషయం అన్నారు.అనంతరం కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ గొల్ల కురుమల నిరుద్యోగులుగా ఉంటున్నారు.సీజన్లో వ్యాధుల పట్ల కురుమలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రాజకీయ రంగాలలో ముందుండాలన్నారు.వేలాల మల్లన్న స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవి యాదవులకే ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.గట్టు మల్లన్న గుడికి ఇద్దరు ఒగ్గు పూజలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు మాయ సమ్మయ్య యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మాయ సంతోష్ యాదవ్, బాపు గంద్రకోట సది యాదవ్, గెల్లు సాయిలు యాదవ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గంగరబోయినా రఘు



**తరంగాలు /కురవి :**
కురవి మండలం గుండ్రాతిమడుగు(విలేజ్)కి చెందిన ఏర్పుల అంజయ్య కుమారుడు నరేష్ కుటుంబ కలహాలతో ఇటీవల వంటిపై పెట్రోల్ పోసుకొని పరిస్థితి క్షీణించి మృతి చెందాడు. పెద కుటుంబం కావడంతో ఇంట్లో కనీస అవసరాలు తీర్చే ఇంటికి పెద్ద దిక్కుగా ఉండే నరేష్ మృతితో కుటుంబం రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న కురవికి చెందిన యువకుడు ఇన్స్టాగ్రాం రఘు తన నిండు మనసుతో దాతలు కురవి గ్రామానికి బాధే రాజేష్ ఒక నెలకు సరిపడ సరుకులు,మరో దాత వరంగల్ కి చెందిన పుల్ సింగ్ వీరు ఇద్దరు స్పందించి వారికి కావాల్సిన కనీస అవసరాల నిమిత్తం రెండు నెలలకు సరిపడ 25,25 కేజీల బియ్యం,కూరగాయలు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.ఆపద సమయంలో మా స్వగృహానికి వచ్చి మమ్మల్ని ఆదుకున్న రఘుకి మృతుని భార్య జేరినా కుమారుడు సాధిక్ కుమార్తె యశ్వంతి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి శరత్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చితికబాదిన ఉత్తమ ఉపాధ్యాయురాలు

**-చేయి విరిగేలా కొట్టిన వైనం ....**
**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**





**తరంగాలు/ తొర్రూరు:**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు విద్యార్థి చేయి విరిగేలా కొట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లు చేతులు విరిగేలా కొట్టడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న బాల రక్షక ప్రతినిధులు విద్యార్థిని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించి విద్యార్థిపై చేయి చేసుకున్న టీచర్ ను విచారణ చేయడం జరిగిందని తెలిసింది.ఇలా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి తీర్చిదిద్దాలి గాని విద్యార్థి చెయి కీళు విరగొట్టేలా కొట్టడం, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలి అంటేనే విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు.మహబూబాబాద్ జిల్లాలోనే ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్న ఉపాధ్యాయురాలు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి చేతి కీళ్లు విరిగేలా కొట్టడం ఆ విషయాన్ని తొర్రూర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు గోప్యంగా ఉంచడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందేమాతరం ఫౌండేషన్ లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులను ఇంత దారుణంగా కొట్టడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తొర్రూర్ జడ్పీ హైస్కూల్లో ఏం జరుగుతుంది. గతంలో కూడా విద్యార్థులతో పనులు చేయించడం ఆరో తరగతి విద్యార్థిని ఐదున్నర ఫీట్ల స్టూల్ ను మోపించడం, విద్యార్థులకు బాత్రూం లేక ఇబ్బందులు పడుతున్న తీరును కూడా పలు రకాల సమస్యలను విద్యార్థులతో ఉపాధ్యాయులు ఉండే తీరుపై కూడా పలు వార్తలు పలు పత్రికల్లో ప్రచురించినా కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులు చిన్నచూపు చూస్తూ ...ఇష్టం వచ్చినట్లు కొట్టడం,ఇష్టం వచ్చిన పనులు చేయించడం చీటికిమాటికి విద్యార్థులను టార్గెట్ చేస్తూ బెదిరించడం జరుగుతుందని పలు పత్రికల్లో పలు కథనాలు వచ్చాయి.అయినప్పటికీ కూడా ఆ ఉపాధ్యాయుల తీరు మారకుండా 6,వ తరగతి విద్యార్థి చేతి కీళ్లు విరిగేలా కొట్టి గోప్యంగా ఉంచుతూ హాస్పిటల్ తిప్పుతున్నారు . కనీసం విద్యార్థి తల్లిదండ్రులకు కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా హాస్పిటల్లో చూపిస్తూ ఉండటంలో ఆంతర్యం ఏమిటి... అని తొర్రూర్ జడ్పీ హైస్కూల్ గురించి చర్చనీ అంశంగా మారింది.


# బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని...



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
హనుమకొండ నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ కాపువాడలో క్రీ. శే గుణిశెట్టి సమ్మయ్య ఎల్కమ్మ జ్ఞాపకార్థం భద్రకాళి చెరువు మత్తడి ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.అదే ఆవరణలో ఇటీవల ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు ఎస్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులు సతీష్, మాడిశెట్టి రాజు, పల్లం రమేష్, రామకృష్ణ యాదగిరి, సుధాకర్, సమ్మయ్య, రాజు,విగ్రహ దాత గుణిశెట్టి సుధాకర్ గారు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్**



**తరంగాలు/పర్వతగిరి:**
పర్వతగిరి మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అమలవుతున్న పథకాలు అన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపిచ్చారు.ప్రజా ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రతి అర్హునికి వారి ఇంటి వద్దకు తీసుకువెళ్లి ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న దళారీ వ్యవస్థ ఈ ప్రజా ప్రభుత్వంలో ఉండదని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తించి స్థానిక ఎలక్షన్స్ లో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కాంగ్రెస్ పార్టీ మరియు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కల్పిస్తారని అన్నారు. ఇటీవల కొన్ని పార్టీలు కొన్ని సంస్థలు ఎమ్మెల్యే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు పై దుష్ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మాట్లాడిన మాటలను వక్రీకరించి బిజెపి బిఆర్ఎస్ పందాలో కోందరు నడుస్తు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు మేధావులు అన్ని గమనిస్తూనే ఉంటారని అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు అందరి ఆశీర్వాదంతోనే కె ఆర్ నాగరాజు గెలిచారని అధిక మెజారిటీతో అన్ని వర్గాల ప్రజల మెప్పు పొందారని భవిష్యత్తులో స్థానిక సంస్థ ఎలక్షన్లలో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు గెలుచుకుంటుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సువార్త,మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు రతన్ రావు,మాజీ సర్పంచ్ బిలు నాయక్,మాజీ ఎంపీపీ రంగయ్య,రేవతి కుమార్, కోఠి,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కనకయ్య, నరేడ్ల సంతోష్,పోకల శంకర్, ఎండి సర్వర్,దామర సదయ్య, దొనకి కొమురయ్య, నరసయ్య, సైదులు కనకరాజు,చల్ల వెంకన్న,గడ్డం జనార్ధన్,రాఘవులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి.

**-తస్మాత్ జాగ్రత్త**



**తరంగాలు/వరంగల్ క్రైమ్:**
డ్రంక్ అండ్ డ్రైవ్ తఖీల సమయంలో మందుబాబులను కట్టడి చేసేందుకుగాను వరంగల్ ట్రాఫిక్ విభాగంలోకి బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి.ఇకపై మందుబాబులు తస్మాత్ జాగ్రత్తగా వుండాలని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ తెలియజేసారు.ట్రైసిటి పరిధిలో డ్రంక్ అండ్ డ్రై తనఖీతో పాటు శాంతి భద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి ఎదురయ్యే సమస్యలను దాడులను నియంత్రించి పోలీస్ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించేందుకుగాను పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయము నుండి మంజూరైన బాడీ వార్న్ కెమెరాలను వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ట్రాఫిక్ అధికారులకు అందజేసారు.కమీషనరేట్ పరిధిలోని మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు మూడు చోప్పున బాడీ వార్న్ కేమెరాలను అందజేయడం జరిగింది.ఇక పై నగరంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు బాడీ వార్న్ కెమెరాలను ధరించి తనీఖీలు చేపట్టడం జరుగుతుంది.తద్వారా తనిఖీల సమయంలో ఎవరైన వాహనదారుడు పోలీసులపై దాడులకు పాల్పడిన, దూషించి,మరేతర విధులను ఆటంకపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారి ఒంటి వున్న కెమెరా సంఘటన స్థలంలో జరిగిన వాస్తవాలను చిత్రికరించడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ అధికారులు తనీఖీల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు అనవుగా వుంటుందని ఏసిపి తెలియజేసారు.ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, షూకూర్,నాగబాబుతో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

# అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నవోదయ టాలెంట్ టెస్ట్ ప్రజ్ఞా కోచింగ్ సెంటర్..



**తరంగాలు/నర్సంపేటఆర్సీ**
విద్యార్థులు పోటితత్వాన్ని పెంపొందించుకోవాలి ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి.వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రజ్ఞా కోచింగ్ సెంటర్ నందు నవోదయ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ టాలెంట్ టెస్ట్ లో దాదాపుగా 58 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ , అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యాభివృద్ధిలో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యను మించిన ఆయుధం లేదన్నారు, టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ఎస్ యశ్వంత్ జె అకిరా నందన్,ద్వితీయ ఎం మనస్విని,తృతీయ బి మోక్షజ్ఞ నాలుగవ ఎం మనస్విని మరియు ఐదవ ర్యాంకు ఎం రిషీకు లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జ్ కర్నాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జ్ కంటె సంధ్యారాణి ఉపాధ్యాయులు డి దేవేందర్ ,బి మధుకర్, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## తెలంగాణ తొలి బహుజన వీరుడు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్





**-ఐక్యతతో పోరాడితే సాధించలేనిది ఏది లేదని నిరూపించిన అతి సామాన్యుడు సర్వాయి పాపన్న**

**-సర్వాయి పాపన్న పోరాట చరిత్ర తెలంగాణకే గర్వకారణం**

**-గౌడన్నలకు అండగా కాటమ్మయ్య రక్షా కిట్స్ పంపిణీ**

**-బిసిల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ**

**-మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి..**







**తరంగాలు ప్రతినిధి /ఘనపూర్:**

బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని,అతి సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీత కార్మికుడిగా కొనసాగిన తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు పాపన్న అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కీర్తించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లింగాల ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం బీసీ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్సగ్రేషియా బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మన హక్కుల కోసం, సమస్యల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. మనకి తెలియకుండానే మన పూర్వికుల పోరాట స్ఫూర్తి మనకు వస్తుందని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటాలను ఆనాడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేసారని తెలిపారు. ఈనాడు గౌడ కులుస్తులు చైతన్యమయ్యి... పాపన్నను మార్గదర్శకంగా తీసుకుంటున్నారని అన్నారు. ఏ ఒక్క గౌడ కులస్తులు తాటి చెట్టు మీద నుండి పడకుండా.. వారి రక్షణ కోసం ప్రభుత్వం అలోచించి కాటమయ్య రక్షా కిట్స్ ని రూపొందించిందని వివరించారు. ఎన్ఐటి వారు పరిశోధనలు జరిపి కాటమయ్య రక్షా కిట్స్ ని తయారు చేసారని, 2 సంవత్సరాలల్లో రాష్ట్రంలోని ప్రతీ ఒక్క గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్స్ అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కిట్స్ వాడకం గురించి...శిక్షణ తీసుకోని దీనిని ఎలా వాడాలో అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కులగణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని అనేక కార్పొరేషన్ లను ఏర్పారచామని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ద్వారా... మరుగున పడుతున్న కుల వృత్తులకు.. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక శిక్షణ ఇచ్చి... జీవన ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా కృషి చేస్తున్నామని వేల్లడించారు. కుల వృత్తిని అనుసరిస్తూనే.... మన బిడ్డలకు విద్యను కూడా అందించాలని, బిడ్డల చదువు విషయంలో ఏ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఉన్నతమైన విద్యతో కుటుంబ దిశా... దశ మారుద్దని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 25000 పాఠశాలలో 1100 కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులను చేశామని, పాఠశాలాన్నింటికి ఉచిత కరెంట్, తాగనీరు ఇస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఏర్పడగానే 19000 మంది టీచర్ లకు ప్రమోషన్ లు ఇచ్చామని తెలిపారు. మహనీయుల విగ్రహం పెట్టడంతోనే సరిపెట్టవద్దని వారు చేసిన పోరాటాలను నిత్యం స్మరించుకోవాలని సూచించారు. వారి విగ్రహం చూసినప్పుడల్లా మనలో మార్పు రావాలని అన్నారు.

**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

తెలంగాణా చరిత్రలో నిలిచే ఎన్నో పోరాటాలు చేసిన మహనీయులకు ఇన్ని రోజులు తగిన గుర్తింపు లభించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాతే వారిని అధికారికంగా గౌరవించుకోగలుగుతున్నామని తెలిపారు. చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ, సర్దార్ సర్వాయి పాపన్న లాంటి వీరుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరుపుకుంటు స్మరించుకుంటున్నామని తెలిపారు. మహనీయుల చరిత్ర అడుగంటి పోకుండా వారి పోరాట పటిమలు భావితరాలకు తప్పకుండా తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం ప్రభుత్వం అలోచించి అందుకు తగ్గట్టుగా సంక్షేమ పథకాలను రూపొందిస్తూ అమలు చేస్తుందని వెల్లడించారు. త్వరలోనే కుల గణన చేపట్టబోతున్నట్లు, జనాభా ప్రాతిపదికనే రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు తెలిపారు. గౌడన్నలు చెట్టు పైనుండి పడి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షా కిట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. బిసిల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలో బిసిలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో మనందరం ముందడుగు వేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన పాపన్నను చరిత్రకారులు చిన్న చూపు చూసారని, భూస్వాములకు వ్యతిరేకంగా అయన చేసిన దండయాత్రల గురించి ఎవరు గొప్ప గా చెప్పలేదని తెలిపారు. పాపన్న ఖిలా షాపూర్ లో పుట్టారాని పాపన్న కట్టిన కోట అక్కడ ఉన్నందున దానికి ఖిలా షాపూర్ అని పేరు వచ్చిందని తెలిపారు. చిన్నతనంలోనే బానిస, బీద బతుకులు ఎన్ని రోజులు అని ప్రశ్నించి ఇంట్లో నుండి వెళ్ళిపోయి సైన్యాన్ని తయారుచేసి భూస్వాముల ఘడిల మీద దండయాత్ర చేసిన చరిత్ర పాపన్నదని కొనియాడారు. 18వ శతబ్దం మొదట్లో సర్వాయి పాపాన్న పెద్ద ఎత్తున్న ఉద్యమం చేసి దండయాత్ర చేసి మొదలు వరంగల్ కోట, ఆ తరువాత భువనగిరి కోటను ఆక్రమించుకున్నాడని వివరించారు. తన వెంట వచ్చే సైన్యం కోసం మన జిల్లాలోనే రెండు కోటలు కట్టించాడని అవి ఒకటి ఖిలా షాపూర్, రెండవది తాటికొండ అని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న సామ్రాజ్యం ఖిలా షాపూర్ నుండి హుస్నాబాద్ వరకు విస్తరింప చేసి బడుగు బలహీన వర్గాలకు ధైర్యం ఇచ్చారానని పేర్కొన్నారు. జనగాం జిల్లా పోరాటాల గడ్డ... జనగామ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని వెల్లడించారు. ఈ మట్టి లోనే తిరుగుబాటు చేసే, ప్రశ్నించే తత్త్వం ఉందని ఈ జిల్లాలో పుట్టడం మన అదృష్టమని అన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లాంటి పోరాట యోధులకి మనం వారసులమని అభివర్ణించారు. లింగాల ఘనపూర్ మండలానికి సంవత్సరానికి రెండు చొప్పున 6 కమ్యూనిటీ హాల్ లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ కులస్తులు ఎవరైనా చెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోతే నెలలోపు ఎక్సగ్రేషియా వచ్చేలా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గౌడ కులస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ సహజమే

**-ఎందరినో చైతన్య వంతులుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం ఉపాధ్యాయ వృత్తికే ఉంటుంది**

**-నేను చదువుకున్న కళాశాలకు ఎమ్మెల్యే గా రావడం చాలా గర్వంగా ఉంది**

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**

ప్రతి ఉద్యోగికి విరమణ సహజమే అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ల ధర్మేంద్ర పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై దర్మేంద్ర ను ప్రత్యేకంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఇంటర్ విద్య అభ్యసించిన కళాశాలకు ఎమ్మెల్యే గా రావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల విద్య తరువాత ఇంటర్ ఒక కీలక మలుపు అని, ఈ దశలో విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని వెళ్లాలని తెలిపారు. దర్మేంద్ర గురుతర భాద్యతను విజయవంతంగా పూర్తి చేసుకుని విరమణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్ లో శేష జీవితం సమావృద్ధిగా గడపాలని కోరారు.

## సబ్సిడీ గ్యాస్ ధ్రువ పత్రాలు అందించిన డీలర్ ఈదునూరి రవి..



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**

నెక్కొండ మండల కేంద్రంలోని ఈదునూరి రవి చౌక ధరల దుకాణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ లలో ఒకటైన మహాలక్ష్మి పథకం లో భాగంగా అభయహస్తం క్రింద ప్రభుత్వంచే జారి చేయబడిన 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలెండర్ పథకానికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పేద ప్రజలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి సబ్సిడీ గ్యాస్ అందుతుందని, సబ్సిడీ గ్యాస్ ఎవరికైనా రానివారు ఉంటే తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, గ్యాస్ పాసు బుక్ లను తీసుకెళ్లి స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ఆన్ లైన్ చేపించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నదని, ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరు తున్నానని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సబ్సిడీ అందని వారు ఎవరు ఉన్నా కూడా వారందరికీ అందే విధంగా అధికారులకు సూచనలు చేయడం జరిగిందని హరీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ నాయకులు కుసు మ చెన్నకేశవులుమార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, రామారపు రాము,ఈదునూరి ప్రభాకర్, సంగని వెంకన్న లెక్కల జనార్దన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి దశ దిశ కర్మకు హాజరైన..

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండ్రి కేవ్లా నాయక్ దశదిన కర్మకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఎమ్మెల్సీ,సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఉముఖ్యమంత్రి వర్యులు,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,వద్దిరాజు కిషన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## కేవ్లా నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...**





**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి:**

రాయపర్తి మండలం ఊకల్ గ్రామం బాలాజీ తండాలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచేందాడు. ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని కేవ్లా నాయక్ చిత్రపటానికి నివాళు లార్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లు,ఏమ్మెల్సీ లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల పై కేసు నమోదు




**తరంగాలు /వరంగల్ జిల్లా ప్రతినిధి :**
ఎస్సార్ నగర్ లో మంచాల అర్జున్ ఇంటిపై రౌడీ షీటర్లు దాడి అని శనివారం రోజు రాత్రి 11 గంటలకు సోషల్ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఎనుమాముల సీఐ రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్ నగర్ పరిధిలోగల మంచాల అర్జున్ పుట్టినరోజు వేడుకలను తన మిత్రులతో ఇంటిలో జరుపుకొని బయటకు వస్తుండగా,అదే కాలనీకి చెందిన జీవన్,వినయ్, కళ్యాణ్ లు రోడ్డు మీద బండ్లు అడ్డుగా ఉన్నాయి. ఎవరు పెట్టినారని అడగగా అర్జున్ కుటుంబ సభ్యులు వచ్చినవారు వెళ్లిపోతున్నారని చెప్పగా ఇద్దరి మధ్యలో ఘర్షణ జరిగింది.ఈ ఘర్షణ లో మొదటగా జీవన్, వినయ్,కళ్యాణ్ ల పై మంచాల అర్జున్ మిత్రులు కర్రలతో దాడి చేయగా గాయాలు అయ్యాయి. అనవసరంగా తమరిని కొట్టారని జీవన్ వినయ్ కళ్యాణ్ లు మంచాల అర్జున్ ఇంటికి వెళ్లి తలుపులు మరియు కిటికీలు విరగొట్టి అర్జున్ పై దాడి చేశారు.ఈ విషయంలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసుకోవడం జరిగింది.ఇట్టి కేసుల్లో ఇరు వర్గాలకు సంబంధించిన వారిలో రౌడీషీటర్స్ ఎవరు లేరని సిఐ రాఘవేంద్ర తెలిపారు.

## దేశ సంపదనుకు కొల్లగొడుతున్న బిజెపి

-జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి
-ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృందం చేయాలి
-సిపిఎం మండల కార్యదర్శి లింగయ్య

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను కొల్లగొడుతూ పెట్టుబడిదారులకు అప్పచెప్పుతున్నారని జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో మాదాసి సలీంరాజు హాల్లో మూడవ మహాసభ ఉప్పాలయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఉప్పలయ్య జెండా ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల మృతి చెందిన పార్టీ నాయకులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలను ఉదృతం చేయాలని మండల కార్యదర్శి కే.లింగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆయన మండిపడ్డారు. రైతంగం కు కనీస మద్దతు ధర కావాలని పోరాటం సందర్భంగా మద్దతు ధర ఇస్తామని మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదని,నిరుద్యోగం, పేదరికం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిందని వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సమస్యల నుండి ప్రజల దృష్టిని మలచడం కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక అని కొత్త రాగం పాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా అమలు జరపడంలో



ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు రుణమాఫీ 60శాతంకు మించి జరగలేదన్నారు. కుంటి సాకుల పేరుతో 40శాతం మందికి ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. రైతు భరోసా అమలు చేయకపోవడంతో రైతులు అప్పుల భారిన పడుతు న్నారన్నారు. వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. వరి పంట కోతకు వస్తుండడంతో వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని, తగిన మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని, అన్ని రకాల ధాన్యానికి 500 బోనస్ ఖరీఫ్ నుండే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొత్త రేషన్ కార్డులు పించన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శులుగా దీకొండ ఉప్పలయ్య,మాదాసి పోచమ్మ,సహాయ కార్యదర్శిగా కే నారాయణ రెడ్డి,సరోజన, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాదాసి యాకూబు,అయినవోలు మండల కమిటీ సభ్యులు దర్శనాల సంపత్, కే. నారాయణ రెడ్డి,బొమ్మ కంటి యాకయ్య,కే కవిత, మణెమ్మ, రాజు, జక్కుల,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యం అసోసియేషన్ ఎన్నిక..

-రాష్ట్ర అధ్యక్షులుగా టైగర్ పురం సంతోష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా గూడెం మధు గౌడ్..

**తరంగాలు ప్రతినిధి/ నల్గొండ:**
తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూట్యూబ్ ఛానల్ ల యాజమాన్యంతో కలిసి నలగొండ జిల్లా నార్కట్ పల్లిలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా టైగర్ పురం సంతోష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా గూడెం మధు గౌడ్,అధికార ప్రతినిధిగా పరకాల సమ్మయ్య గౌడ్,ప్రచార కార్యదర్శిగా ఆదేర్ల రాధా గోవిందు,రాష్ట్ర కార్యదర్శిగా మాటూరి రవీందర్ గౌడ్, దోటి సైదుల్ యాదవ్,ఉపాధ్యక్షులుగా చంద వారి రాము,నాతారి రంజిత్,దయ్యాల వెంకన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానల్స్ సమస్యల సాధన కోసం తన వంతు సహకారం అందిస్తానని,త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి



యూట్యూబ్ ఛానల్స్ విలేకరులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను సీఎంకు నివేదించి శాటిలైట్ ఛానల్స్ విలేకరులకు ఏ విధంగానైతే రాయితీలు అందుతున్నాయో అదేవిధంగా యూట్యూబ్ ఛానల్స్ విలేకరులకు కూడా వర్తించేలా కృషి చేస్తానని సంతోష్ కుమార్ తెలియజేశారు.యూట్యూబ్ ఛానల్స్ విలేకరులపై ఎలాంటి దాడులు చేసినా గాని వారిని కించపరిచిన గాని ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ కలిగిన యూట్యూబ్ యాజమాన్యాలకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, వ అలాగే ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని,విలేకరుల పిల్లలకు విద్యలో 50శాతం రాయితీ ఇవ్వాలని,ఒకవేళ విలేకరులు మృతి చెందితే వారికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,వారికి కనీస వేతనం నెలకు 10వేల రూపాయలు ప్రభుత్వం అందించాలని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి సుమారు 50 మంది యూట్యూబ్ ఛానల్ విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ...




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**
ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవంలో భాగంగా చెన్నారావుపేట గ్రామంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జాగృతి విద్యానికేతన్ నుండి




మొదలుపెట్టి ఎస్బిఐ వరకు కొనసాగింది. వృద్ధులు ప్లే కార్డ్ లు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ వయోవృద్ధులకు చెన్నారావుపేట మండల హెడ్ క్వార్టర్ లో డే కేర్ సెంటర్ అవసరం ఉందని దీనిని త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, దీని వలన వృద్ధులకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు అనేక సూచనలు చేశారు.వృద్ధులకు ఆరోగ్యం, జీవితం పట్ల భరోసాను జాగ్రత్తలను సూచిస్తూ అవగాహన కల్పించారు.ఈ ర్యాలీలో వరంగంటి మల్లయ్య,పత్తి అనంతరెడ్డి,వరంటి కుమారస్వామి, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణ, కంది నారాయణరెడ్డి, తోట ఆనందం, కోరె కట్టయ్య దొనికెల వీరయ్య, మర్రి సాంబయ్య, పత్తి సంజీవరెడ్డి, సిద్దె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


## వ్యవసాయ మార్కెట్ పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

**తరంగాలు/పరకాల**
నూతన పరకాల వ్యవసాయ మార్కెట్ పాలకమండలి బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఆదివారం పరకాల ఆర్టీసీ డిపో నుండి వ్యవసాయ మార్కెట్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో జరిగిన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ కమిటీ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తో పాటు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత-రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి నిస్వార్ధంగా కృషిచేసి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు,రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పాలకమండలి విజయవంతంగా సేవలందించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. పరకాల





వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పరకాల ప్రాంతం రైతు వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావున రైతు సోదరులకు అన్ని



రకాల వసతులను కల్పిస్తామని అన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం అభివృద్ధి చేసుకుందామన్నారు. పరకాలలో రైతులు క్రయవిక్రయాలు చేయడం వల్ల ఉపాధి కల్పించిన వాళ్ళం అవుతామని, తగు రవాణా ఖర్చు కూడా తగ్గుతుందని అన్నారు. మార్కెట్ ఆవరణలో శిథిలా వ్యవస్థలో ఉన్న గోదామును పరిశీలించి తిరిగి పునః ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ కు కోల్డ్ స్టోరేజ్, వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు, పరకాల మండల అధ్యక్షుడు, నడికుడ మండల అధ్యక్షుడు, పరకాల మున్సిపాలిటీ పాలకవర్గం, వ్యవసాయ మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత...

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తున్న టీఎస్ 24 టి 0651 నెంబర్ గల బొలెరో వాహనాన్ని వర్ధన్నపేట



ఎస్సై ప్రవీణ్ కుమార్ అడ్డుకున్నారు. నీలగిరి స్వామి తండా కు చెందిన మాలోతు రాజేందర్ అనే వ్యక్తి తరలిస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ఆ వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బతుకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో నేడు బతుకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నెక్కొండ మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ పిలుపునిచ్చారు. చంద్రుగొండ గ్రామ పార్టీ నాయకులు, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఉదయం 8 గంటల వరకు బతుకమ్మ విగ్రహ ప్రతిష్టాపన కు రావాలని కోరారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం...

**-ఎంఈవో లుగా పదోన్నతి పొందిన వారితో పాటు ఎక్సైజ్ సిఐ కి ఆత్మీయ సన్మానం**



**తరంగాలు/ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పైన వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పీజీహెచ్ఎం ల నుండి ఎంఈవో లుగా పదోన్నతి పొందిన తాండూర్ ఎంఈఓగా పదవి బాధ్యతలు స్వీకరించి రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు ఎన్ మల్లేశం, జైపూర్ లో ఎంఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరించ్చిన వాకర్స్ సభ్యులు బి శ్రీనివాస్ ను అదేవిధంగా మంథిని నుండి బదిలీ పై మంచిర్యాల పట్టణములో ఎక్సైజ్ సి.ఐ గా విధులు నిర్వహిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సలహాదారుడు గురువయ్య ను వాకర్స్ సభ్యులు పూల బొకేలు అందజేసి శాలువాల తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మల్లేశం,శ్రీనివాస్, ఎక్సైజ్ సిఐ రాబోయే కాలంలో మీరు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతులు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మమ్ములను ఈ విధంగా ఘనంగా ఆత్మీయ సన్మానము చేసినందున చాలా సంతోషంగా, ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య , ఉపాధ్యక్షుడు ఆకుల సత్యన్న , కార్యదర్శులు పుప్పిరెడ్డి రామ్ రెడ్డి, రవి సాగర్ , లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు , సలహాదారులు నీలి శ్రీనివాస్, మోహన్ , పి . రామ్ రెడ్డి , కృష్ణ రెడ్డి. , మహేష్ , సురేందర్ ,సత్యనారాయణ రెడ్డి , రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి , తిరుపతన్న , చారి , సందీప్ , దత్తాత్రేయులు , పర్వతాలు మాధవ్,సుధీర్ అన్న, అంకం చెంద్రయ్య , అడిచర్ల రాజేశం , మార్కండేయులు , చిందం మొగిలి , ప్రేమ్ రావ్, రామస్వామి, సత్యనారాయణ , విగ్నేష్ , కేశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధికి దిక్సూచి

**-షాద్నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి**



**షాద్ నగర్ తరంగాలు**
షాద్ నగర్ నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధికి కేవలం ఎనిమిది నెలల పాలనలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధికి దిక్సూచిగా మారారని షాద్నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి కితాబునిచ్చారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందుతున్నారని కొనియాడారు. నియోజకవర్గం లోని నందిగామ, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడెం తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని మండలాలకు ఇండోర్ స్టేడియం, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖల కోట్ల రూపాయలు విలువచేసే రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను, గ్రామాలను, తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని చెంది తిరుపతి రెడ్డి ప్రశంశించారు.

# ఇందిరమ్మ కమిటీ లో సోషల్ మీడియా వారియర్స్ నీ చేర్చాలి



**తరంగాలు/పరకాల**
ఇందిరమ్మ కమిటీ లో సోషల్ మీడియా వారియర్స్ నీ చేర్చుమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన టీపీసీసీ సోషల్ మీడియా సెక్రెటరీ మహమ్మద్ ముస్తక్ నేహాల్ టీపీసీసీ సోషల్ మీడియా పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ రాయిడి జీవన్ రెడ్డి. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గల్లో సోషల్ మీడియా వారియర్స్ మండల, గ్రామా మరియు డివిజన్ కోఆర్డినేటర్స్ పేర్లను త్వరలో వేసే ఇందిరమ్మ కమిటీ లో చేర్చాలని ఆదివారం రోజున హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన టీపీసీసీ సోషల్ మీడియా సెక్రెటరీ మహమ్మద్ ముస్తక్ నేహాల్ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పరకాల నియోజకవర్గం రాయిడి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అనేక నియోజకవర్గల్లో సోషల్ మీడియా మొదటి మూడు కమ్యూనికేషన్ సాధనల్లో ఒకటి, సోషల్ మీడియా మండల, గ్రామా, డివిజన్ కోఆర్డినేటర్స్ చాలా కష్టపడి గతః అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సోషల్ మీడియా పాత్ర చాలా ముఖ్యమైనది, పారదర్శకతను మెరుగుపరచడానికి సోషల్ మీడియా సంభావ్యంగా ఉపయోగించడం కాంగ్రెస్ లో పనిచేస్తుంది, కాబట్టి కాంగ్రెస్ తన ఆలోచన మరియు లక్ష్యాలను కమ్యూనికేట్ చేయడానికి సోషల్ మీడియాను ఒక ప్రధాన వేదికగా ఉపయోగించడం కొనసాగించగలిగితే, అది కచ్చితంగా మంచి విషయం అని మేము భవిస్తున్నాము, దీనికీ సంబంధించి పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి ఇందిరమ్మ కమిటీలల్లో సోషల్ మీడియా వారియర్స్ పేర్లను చేర్చవలసిందిగా కోరుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బజ్జీలు ఉద్దెర ఇవ్వలేదని కాగుతున్న నూనె పోశాడు



**గద్వాల తరంగాలు**
జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో ఘటన. గ్రామంలో నిన్న సాయంత్రం బుజ్జన్న గౌడ్ హోటల్ కి వెళ్ళాడు వినోద్. మిర్చి బజ్జీలు ఉద్దెర ఇవ్వమని అడిగాడు వినోద్. ఉద్దెర ఇవ్వనని చెప్పిన హోటల్ యజమాని బుజ్జన్న గౌడ్ పై కాగుతున్న నూనె పోశాడు వినోద్ బుజ్జన్న గౌడ్ తో పాటు వెనకాల ఉన్న వీరేష్ పై కూడా కాగుతున్న నూనె పడటంతో తీవ్రగాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు వైద్యులు ఎక్కడ పోతుంది ఈ మానవ సమాజం. అదుపు తప్పుతున్న భావోద్వేగాలు అట్టడుగు స్థాయికి చేరిక.

# తిరుమల లడ్డు అపచారం పై ఆమనగల్‌లో హిందూ సంఘాల నిరసన



**ఆమనగల్ తరంగాలు**
తిరుమల తిరుపతి దేవస్థానంలడ్డు మహాప్రసాదం అపచారం చేసినందుకు నిరసనగా ఆమనగల్ పట్టణంలో హిందూ సంఘాలు ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా, నాటి వైసీపీ ముఖ్యమంత్రి జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహరించిన వైసీపీ ప్రభుత్వం, టీటీడీ ధర్మకర్తలు మరియు మాజీ ముఖ్యమంత్రి జగన్ పై విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు దాస్యం వంశీ కృష్ణ,అంజయ్య, విశ్వనాధం, ఆనంద్ ,తిరుపతి మాధవాచారి, మనోహర్, నిరంజన్ నర్సింహా, ఎర్రవోలు మహేష్, ఏబీవీపీ నాయకులు లండం మల్లేష్,భజరంగ్ దళ్ నాయకులుస్థానిక కౌన్సిలర్లు దుర్గయ్య, నర్సింహా, శేఖర్, లక్ష్మణ్, కృష్ణ, శ్రీకాంత్ సింగ్, పాపిషెట్టి రాము,శ్రీను, ఆనంద్, మహేష్,ధోని తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం

**-టీయుడబ్ల్యూజే(ఐ జెయు) మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**
**-కూకట్ పల్లి లో దరఖాస్తుల స్వీకరణ**



**కూకట్ పల్లితరంగాలు**
జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులో జర్నలిజానికి మరింత గడ్డుకాలం రానందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు. అర్హులందరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ నుంచి ప్రతి సోమవారం గచ్చిబౌళికి ఏసీ బస్సు



**హనుమకొండ తరంగాలు**
హనుమకొండ టీజీఎస్ ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్ గచ్చిబౌళికి ప్రతి సోమవారం రాజధాని ఏసీ బస్సు నడిపేందుకు టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజియన్ సన్నాహాలు చేస్తున్నది. వరంగల్, హనుమకొండతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇతర వర్గాల వారు హైదరాబాద్‌లో ఏ ప్రాంతానికి ఎక్కువగా ప్రయాణిస్తున్నారనే అంశంపై తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సర్వే చేసింది. అధిక శాతం హైదరాబాద్ గచ్చిబౌళికి వెళ్తున్నట్లు గుర్తించి ఈ మేరకు ప్రతి సోమవారం ఉదయం 5 గంటలకు హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్ నుంచి రాజధాని ఏసీ బస్సు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. హనుమకొడ నుంచి గచ్చిబౌళికి 8277 నంబర్ బస్సు, గచ్చిబౌళి నుంచి హనుమకొండకు రావడానికి 8278 నంబర్ బస్సును కేటాయించారు. ఈ నంబర్ల ఆధారంగా ఆర్టీసీ వెబ్‌సైట్ నుంచి రిజర్వేషన్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-22 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకున్న విద్యార్థులు**




**కూకట్ పల్లి తరంగాలు**
కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యాసంవత్సరంలో, పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం సెప్టెంబర్ 29 : 2024 ఆదివారం రోజున కూకట్ పల్లి లోని రాజావారి రుచులు హెరిటల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. కూకట్ పల్లి హై స్కూల్ లో చదువుకున్న రోజుల్లోని గత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు , పాఠశాల స్థాయి విద్యనభ్యసించే రోజులే రోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమ మన సులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన అల్లర్లు ఆడిన ఆటలు పాడిన పాటలు ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి మొమెంటులు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 22 సంవత్సరాల పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు ఇలా మీరందరూ మా ముందు ఇలా కూర్చొని ఉంటే ఇంకా మేము మీకు పాఠాలు బోధిస్తున్నాము అన్న భావన కలుగుతుంది అన్నారు మిమ్మల్ని ఈ స్థాయిలో చూస్తుంటే గర్వంగా ఉందని అన్నారు ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు సంతోషపడుతున్నామన్నారు. విద్యార్థి విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్నపిల్లలు గా మాదిరిగా మారి ఆటపాటలతో సంతోషంగా గడిపారు అనంతరం ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. మేము ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాబాసం నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి ,కృష్ణా రెడ్డి ,విజయమ్మ,స్వర్ణ లీల, పద్మావతి తదితరులతోపాటు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# 2వ వర్ధంతి



## కీ॥శే॥ గడ్డం ఉప్పలయ్య గారు

మరణం : 30-09-2022

మీ చెరగని చిరునవ్వు మా మనస్సులో చిరస్థాయిగా నిలిచినా
మీ మరణం మాకు తీరని లోటు .
మీరు మానుండి దూరమై రెండు సంవత్సర కాలం గడిచినా
మీ మధుర స్మృతులు, జ్ఞాపకాలు మా మదిలో పదిలం.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

ఇట్లు : కుటుంబ సభ్యులు

## బిజినెస్

### అనిల్ అంబానీకి కలకత్తా హైకోర్టు బిగ్ రిలీఫ్. ఏం జరిగిందంటే..?!




రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత అనిల్ అంబానీకి బిగ్ రిలీఫ్ లభించింది. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ)తో నెలకొన్న వివాదంలో రిలయన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు రూ.780 కోట్లు చెల్లించాలని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ కు ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును కలకత్తా హైకోర్టు సమర్థించిందని పేర్కొంటూ స్టాక్ ఎక్స్చేంజ్ ఫైలింగ్ లో రిలయన్స్ ఇన్‌ఫ్రా తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లోని పురూలియాలో 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణ కాంట్రాక్టుకు పదేండ్ల క్రితం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.3,750 కోట్లకు దక్కించుకున్నది. కొన్ని కారణాలతో ప్రాజెక్టు కార్యరూపం దాల్చకపోవడంతో అభ్యంతరం చెప్పిన దామోదర్ వ్యాలీ కార్పొరేషన్.. తమకు నష్ట పరిహారం కింద కొంత చెల్లించాలని రిలయన్ ఇన్ ఫ్రాను కోరింది. దీంతో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌పై అనిల్ అంబానీ కోర్టు మెట్లెక్కారు. దీనిపై 2019లో విచారించిన ట్రిబ్యునల్ అనిల్ అంబానీకి అనుకూలంగా తీర్పు చెబుతూ రిలయన్స్ ఇన్ ఫ్రాకు రూ.896 కోట్లు చెల్లించాలని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ)ని ఆదేశించింది. ట్రిబ్యునల్ తీర్పును కలకత్తా హైకోర్టులో సవాల్ చేసిన డీవీసీకి రిలీఫ్ లభించలేదు. ట్రిబ్యునల్ ఆదేశాలను సమర్థించిన కలకత్తా హైకోర్టు.. రిలయన్స్ ఇన్‌ఫ్రాకు రూ 780 కోట్లు చెల్లించాలని డీవీసీని ఆదేశించింది.

# విదేశాల్లో డిఫెన్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు..

## తొలిసారిగా టాటా గ్రూప్ ప్లాన్..!!

టాటాలు ఎల్లప్పుడూ దేశం కోసం ముందువరుసలో ఉంటుంటారు. దేశంలోని అనేక కీలకమైన రంగాల్లో వ్యాపారాలను స్థాపించి ఇండియాను ప్రపంచ పఠంలో చేర్చటంలో టాటాల పాత్ర చాలా గొప్పది. తమకు వ్యాపారం ద్వారా వచ్చిన లాభాలను తిరిగి ప్రజల కోసమే వెచ్చించటంలో ప్రపంచంలో టాటాలకు మించిన వ్యాపార సంస్థ ఉండబోదని చెప్పటం అతిశయోక్తి కాదు.

డిఫెన్స్ రంగంలో ఇండియా ఇప్పటికీ స్వయం సమృద్ధి సాధించలేదు. కీలకమైన రక్షణ పరికసరాలను ఇప్పటికీ విదేశీ సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. రక్షణ రంగంలో విదేశీ కంపెనీల ఆధిపత్యం ఉంది. అయితే ఓ భారతీయ కంపెనీ విదేశాల్లో డిఫెన్స్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం చరిత్రలో ఇదే తొలిసారి. అవును టాటా గ్రూప్ కంపెనీ విదేశాల్లో భారీ డిఫెన్స్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తుందనే వార్త పెద్ద సంచలనంగా మారింది. గ్రూప్ కంపెనీ అయిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఈ ప్లాంట్‌ను




కాసాబ్లాంకాలో ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ ప్లాంట్ మొదట్లో రాయల్ మొరాకో ఆర్మ్డ్ ఫోర్సెస్ కోసం వాహనాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ కర్మాగారం సంవత్సరానికి 100 యుద్ధ వాహనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఏడాదిలోగా ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇదే తరహా యుద్ధ వాహనాలను భారత సైన్యానికి కూడా సరఫరా చేస్తుంది. వీటిలో పరిమిత సంఖ్యలో వాహనాలు భారత సైన్యంతో సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వాహనాలను లడఖ్ సరిహద్దు వెంబడి మోహరించారు. కంపెనీకి ఈ ఒప్పందం చాలా పెద్దదని, ముఖ్యమైనదని ఎండీ, సీఈవో సుకరన్ సింగ్ వెల్లడించారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా వీటిని అభివృద్ధి చేశాయి

# అక్టోబర్ మొదటి వారంలో ఎయిర్ ఇండియా

## ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్ విలీనం..!

టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్ విమాన యాన సంస్థల విలీన ప్రక్రియ వచ్చే నెల మొదటి వారంలో పూర్తి కానున్నది. అలాగే ఏఐఎక్స్ కనెక్ట్ ఎయిర్ లైన్ డిజిగ్నేటర్ కోడ్ 'ఐ5 కూడా కనుమరుగు కానున్నది. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ రియాల్టీ కానున్నది. రెండు సంస్థల విలీన ప్రక్రియ ఏడాది కాలంగా కొనసాగుతున్నది. ఇంతకుముందు ఎయిర్ ఏషియా ఇండియాగా మొదలైన విమానయాన సంస్థ తదుపరి ఏఐఎక్స్ కనెక్ట్‌గా రూపాంతరం చెందింది.ఎయిర్ ఇండియా




ఎక్స్ ప్రెస్‌లో విలీనం పూర్తయిన తర్వాత వచ్చేనెల మొదటి వారంలో ఏఐఎక్స్ కనెక్ట్ 'ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికెట్ (ఏఓసీ)'.. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ఏఓసీకి బదిలీ అవుతుంది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్ ప్రతి రోజూ సుమారు 400 విమాన సర్వీసులు నడుపుతున్నాయి. వాటిలో 61 బోయింగ్ 737 ఎన్జీఎస్ అండ్ మ్యాక్స్ 27 ఏ320 సీఈఓస్ అండ్ నియోస్ విమానాలు కూడా ఉన్నాయి. రెండు సంస్థల విలీన ప్రక్రియ సజావుగా సాగడానికి ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్ మధ్య వార్ రూమ్ ఏర్పాటు చేసి, కార్యకలాపాలను పర్యవేక్షించారు

# డ్రా దిశగా కాన్పూర్ టెస్టు..

## స్పోర్ట్స్

### -భారత్‌కు ఎదురుదెబ్బ తగిలినట్టే?

కాన్పూర్‌లో వరుసగా రెండో రోజు ఆట సాగలేదు. తొలి రోజు మూడో సెషన్‌లో మొదలైన వాన.. మరుసటి రోజు కూడా కొనసాగడం చూశాం. దాంతో, ఇరుజట్ల ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితం అయ్యారు. ఇక మూడో రోజు వర్షం పడలేదు. అయినా సరే ఒక్క బంతి కూడా పడలేదు. ఔట్‌ఫీల్డ్ తడిగానే ఉండడం, మైదానంలో పలు చోట్ల నీళ్లు నిలవడంతో మ్యాచ్ రిఫరీ ఆటను రద్దు చేశారు. దాంతో, భారత్, బంగ్లాదేశ్ క్రికెటర్లు అసహనం వ్యక్తం చేశారు.నిరుడు వన్డే వరల్డ్ కప్ సమయంలో వాన పడినా గంటలోపే ఆట సాగిన దృశ్యాలు చూశాం. కానీ.. కాన్పూర్ స్టేడియంలో ఆ పరిస్థితి కనిపించలేదు. మూడో రోజు చినకు పడకున్నా సరే నిర్వాహకులు ఔట్‌ఫీల్డ్‌ను సిద్ధం చేయలేకపోయారు.




దాంతో, ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ వైఫల్యంపై అభిమానులుచెపాక్ టెస్టులో బంగ్లాదేశ్‌ను భారీ తేడాతో ఓడించిన భారత్ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో అగ్రస్థానం కాపాడుకుంది. అదే ఊపులో కాన్పూర్‌లోనూ జయభేరి మోగించాలని రోహిత్ సేన అనుకుంది. అయితే.. వర్షం రూపంలో దురదృష్టం టీమిండియాను వెంటాడింది. వరుసగా రెండు రోజులు ఆట సాగలేదు. నాలుగో రోజు పరిస్థితులు అనుకూలిస్తే.. బంగ్లాదేశ్ 107/3తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించనుంది.

**అద్భుతం జరిగితే తప్ప**

ఇక మిగిలిన రెండు రోజుల్లో ఫలితం తేలడం అనుమానమే. దాంతో, ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ టెస్టు డ్రా కావడం తథ్యం. అప్పుడు 2-0తో సిరీస్ సాధించి డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాల్ని మెరుగుపరుచుకోవాలనుకున్న భారత్‌కు పెద్ద షాక్ తగిలినట్టే. ప్రస్తుతం టీమిండియా టాప్‌లో ఉండగా.. ఆస్ట్రేలియా, స్వదేశంలో న్యూజిలాండ్‌ను 2-0తో ఓడించిన శ్రీలంకలు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి

### ఫ్రాంచైజీలకు డెడ్‌లైన్.. అక్టోబర్ 31లోపు జాబితా ఇస్తేనే?



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రిటెన్షన్ విధానం ఉత్కంఠ వీడడంతో ఫ్రాంచైజీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. 17వ సీజన్‌లో నలుగురినే అట్టిపెట్టుకునేందుకు అనుమతిచ్చిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఇప్పుడు .. ఈసారి ఐదుగురికి అనుమతిచ్చింది. దాంతో, పది ఫ్రాంచైజీలు రిటెన్షన్ జాబితా తయారీకి సిద్ధమవుతున్నాయి. ఎవరిని అట్టిపెట్టుకోవాలి? ఎవరెవరిని వదిలించుకోవాలి? అనే విషయంపై ఇప్పటికే ఓ అంచనాతో ఉన్న యాజమాన్యాలు ఇప్పుడు ఈ ప్రక్రియను వేగవంతం చేశాయి.ఎందుకంటే.. నవంబర్‌లో మెగా వేలం నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అందుకని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఫ్రాంచైజీలకు రిటెన్షన్ లిస్ట్ ఇవ్వడానికి గడువు విధించింది. అక్టోబర్ 31 తేదీ సాయంత్రం 5 గంటల లోపు అట్టిపెట్టుకుంటున్న ఆటగాళ్ల జాబితాను తమకు సమర్పించాలని ఫ్రాంచైజీల యజమానులను ఆదేశించింది. దాంతో, నిర్ణీత సమయంలోపు లిస్ట్ పంపేందుకు పది జట్లు సిద్ధమవుతున్నాయి.బెంగళూరులో శనివారం సమావేశమైన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ప్రతి ఫ్రాంచైజీకి ఐదుగురిని అట్టిపెట్టుకునే అవకాశం కల్పించింది. అయితే.. ఈ ఐదుగురిలో భారత ఆటగాళ్లు ఎందరు ఉండాలి? విదేశీ క్రికెటర్ల పరిమితి ఎంత? అనే నిర్ణయాన్ని ఫ్రాంచైజీలకే వదిలేసింది. అయితే రైటు టు మ్యాచ్ విధానాన్ని మాత్రం ఒక్క ఆటగాడికే పరిమితం చేసిన విషయం తెలిసిందే. అంతేకాదు ఈసారి ఫ్రాంచైజీల పర్స్ వాల్యూను కూడా రూ.120 కోట్లుకు పెంచింది. 17 వ సీజన్‌కు ముందు ఫ్రాంచైజీలు రూ.100 కోట్ల పర్స్‌తో మినీ వేలంలో పాల్గొన్నాయి.

# టీమిండియా టీ20 స్క్వాడ్.. జట్టులోకి పేస్ సంచలనం

బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ముగియకముందే పొట్టి సిరీస్‌పై టీమిండియా దృష్టి సారించనుంది. అక్టోబర్‌లో జరుగబోయే టీ20 సిరీస్ కోసం బీసీసీఐ స్క్వాడ్‌ను ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్లు సూర్యకుమార్ యాదవ్ సారథిగా 15మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తున్న మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (%ఋతీబఅ జష్ట్రుఎతీఖఋతీష్ట్రఎ%), పేస్ సంచలనం మయాంక్ యాదవ్ లు డెబ్యూ క్యాప్ అందుకోనున్నారు. దులీఫ్ ట్రోఫీలో సెంచరీతో మెరిసిన ఇషాన్ కిషన్ కు మాత్రం మరోసారి నిరాశ తప్పలేదు. అతడి బదులు వికెట్ కీపర్లుగా సంజూ శాంసన్, జితేశ్ శర్మలను తీసుకున్నారు. అక్టోబర్ 6 నుంచి భారత్, బంగ్లాల మధ్య పొట్టి సిరీస్ మొదలవ్వనుంది.




**భారత స్క్వాడ్ :** సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డి, శివం దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ(వికెట్ కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, మయాంక్ యాదవ్,

MOVIES TIME

సోమవారం 30, సెప్టెంబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper




# హరిహర వీరమల్లు' కోసం పాట పాడబోతున్న పవన్ కళ్యాణ్.?

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం మళ్లీ మొదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విజయవాడలో శరవేగంగా జరుపుకుంటుంది. అలాగే మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.ఈ మూవీలో పవన్ కళ్యాణ్ ఒక పాట పాడినట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఈ పాటకు సంబంధించిన షూటింగ్‌ను కూడా కంప్లీట్ చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ పాటను దీపావళి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై ప్రకటన రావాల్సి ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ ఖుషి, తమ్ముడు, జానీ, గుడుంబా శంకర్, పంజా, అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి వంటి సినిమాల్లో పాట పాడి అలరించారు. అయితే హరిహర వీరమల్లు సినిమా కోసం కూడా పాట పాడుతుండడంతో ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# బాక్సాఫీస్ వద్ద 'దేవర' ర్యాంపేజ్

## రెండు రోజుల్లో రూ. 243 కోట్లు..


ఎన్టీఆర్ కథానాయకుడిగా, కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం దేవర. ఆరేండ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా రావడంతో అటు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా మొదటిరోజే నుంచే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది.వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు కూడా అదే జోరును చూపించింది. రెండో రోజు ఏకంగా రూ.71 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో రెండు రోజుల్లో రూ.243 కోట్లు వసూళ్లను సాధించింది. ఈరోజు అదివారం హాలీడే కావడం దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.




# జాన్వీకపూర్ అలా చేసిందేమిటి?

సినిమాలో పాత్రలు స్ట్రాంగ్‌గా వుంటే.. వాటి ఔచిత్యంలో క్లారిటీ వుంటే ఆ పాత్రలు వెండితెరపై బాగా పండుతాయి. అలాంటి క్యారెక్టర్స్ అందరికి చిరకాలం గుర్తుండిపోతాయి. అందుకే పాత్రల సృష్టి విషయంలో దర్శకులు శ్రద్ధ పెడుతుంటారు. పాత్రలు శక్తివంతంగా వుంటే.. ఆ సినిమా విజయంలో కూడా అవి కీలక భూమిక పోషిస్తాయి. ఇక వివరాల్లోకి వెళితే.. ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన చిత్రం జనతా గ్యారేజ్. ఈ చిత్రం సాధించిన విజయం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే తాజాగా ఈ ఇద్దరి కలయికలో రూపొందిన మరో చిత్రం 'దేవర'. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో నటించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదలైన సంగతి అందరికి విదితమే. ఈ చిత్రానికి మంచి టాకే వచ్చింది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎన్టీఆర్ అభినయానికి, ఆయన అభిమానులు ఫిదా అవుతున్నారు. ఈ చిత్రం మంచి ఓపెనింగ్స్‌ను సాధించింది. రెండు తెలుగు రాష్ట్రల్లోనే కాకుండా విదేశాల్లో కూడా రికార్డుల కలెక్షన్లను సాధిస్తోంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ నటించిన దేవర, వర పాత్రలు కూడా అందర్ని ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండు పాత్రలు కూడా ఎంతో శక్తివంతంగా వున్నాయి. కాగా ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ప్రముఖ నటి శ్రీదేవి తనయురాలు జాన్వీ కపూర్ పాత్రపై కామెంట్స్ వినపడుతున్నాయి. తంగం పాత్రలో కనిపించిన జాన్వీ పాత్ర నిడివి చాలా తక్కువ వుందని, కేవలం గ్లామర్ కోసమే జాన్వీని తీసుకున్నట్లుగా కనిపించిందని, ఆమెలోని నటనను కొరటాల వాడుకోలేదని విమర్శలు వస్తున్నాయి. తంగం పాత్రతో చెప్పించిన డైలాగులు కూడా అంతగా యాప్ట్‌గా లేవని అంటున్నారు సినీ జనాలు. తంగం పాత్రపై శ్రద్ధ పెట్టి, ఆ పాత్రను కూడా ఆకర్షణీయంగా డిజైన్ చేస్తే సినిమాకు ప్లస్ అయ్యేందని అంటున్నారు రివ్యూవర్స్. జాన్వీ కూడా ఈ విషయంలో కాస్త ఇంట్రెస్ట్ చూపాలని అంటున్నారు ఆమె అభిమానులు.






# ఏం మాయని సాంగ్‌కు సూపర్ రెస్పాన్స్

అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'రాచరికం' . అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన అప్సరా రాణ స్పెషల్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.ఇటీవలే ఈ చిత్రం నుంచి ఏం మాయని మాయని మాయని మంత్రం చేశావే.. అంటూ సాగుతున్న ఈ పాటలో అప్సరా రాణి రొమాంటిక్ లుక్‌తో మాయ చేస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది. వెంగీ రాస్తూ.. సంగీతం అందించిన ఈ పాటను హరిచరణ్ పాడాడు. ఈశ్వర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో అప్సరా రాణి సంప్రదాయ కుటుంబానికి చెందిన అమ్మాయిగా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్ థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# విశ్వక్‌సేన్ వరుస సినిమాలు ఒప్పుకోవడానికి ఇదే రీజన్

తెలుగు సినీ పరిశ్రమలో ఎటువంటి నేపథ్యం లేకుండా దూసుకొచ్చిన యువ క్రేజీ కథానాయకుల్లో విశ్వక్‌సేన్ ఒకరు. ఫలక్‌నామా దాస్, ఈ నగరానికి ఏమైంది, హిట్ చిత్రాలతో కుర్రకారులో మంచి ఇమేజ్‌ను పెంచుకున్నాడు ఈ అగ్రెసివ్ హీరో. తన ప్రతి చిత్రం ప్రమోషన్స్ టైమ్‌లో ఏదో ఒక మ్యాజిక్ చేసి సినిమాకు మంచి బజ్‌ను తెచ్చిపెట్టుకోవడం ఈ హీరోలో వున్న మరో ప్రత్యేకత. ఇటీవల సరైన కమర్షియల్ హిట్ లేక సతమతమవుతున్నాడు విశ్వక్. అయినా కూడా విశ్వక్‌సేన్ మార్కెట్‌కు వచ్చిన ఢోకా ఏమీ లేదు. ఆల్‌మోస్ట్ తన పారితోషికాన్ని డబుల్ చేసి మరి నిర్మాతల దగ్గర వసూలు చేస్తున్నాడు. అంతేకాదు ఇప్పుడున్న పాపులారిటీని, క్రేజ్‌ను క్యాష్ చేసుకునే పనిలో వున్నాడు విశ్వక్, ప్రస్తుతం ఈ యువ హీరో మెకానిక్ రాకీ అనే చిత్రంతో పాటు లైలా అనే సినిమాను చేస్తున్నాడు. ఈ చిత్రాలతో పాటు మరో మూడు సినిమాలు వరుసగా అంగీకరించాడు. అంతేకాదు ఈ సినిమాలన్నీ వచ్చే సంవత్సర పూర్తయ్యే లోపు పూర్తిచేసి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇదంతా విశ్వక్ తన బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకునే ప్రణాళిక అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సక్సెస్, పాపులారిటీ వున్నప్పుడు నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనేది విశ్వక్ ప్లాన్. ఎందుకంటే వన్స్ చరిష్మా, సక్సెస్ లేకపోతే సినీ పరిశ్రమలో పట్టించుకునే నాథుడే వుండడు. సో%ౌ% ఏది ఏమైనా విశ్వక్‌ది తెలివైన నిర్ణయమే అంటున్నారు సినీ వర్గాలు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**